# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 10-06-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: | పేజీలు: 4 | వెల: రూ.1/-


### ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కారు.. ఇద్దరు మృతి..

హైదరాబాద్,జూన్ 9( నిజం చెపుతాం న్యూస్ )

జయశంకర్ జిల్లా భూపాలపల్లి మండలం రాంపూర్ కమలాపూర్ గ్రామాల మధ్యలో ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా వస్తున్న కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు చికిత్స పొందుతూ మృతి చెందారు.

### అమరావతే రాజధాని : ఏపీ సీఎస్

హైదరాబాద్,జూన్ 9( నిజం చెపుతాం న్యూస్ ) రాజధాని రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిరబ్ కుమార్ శుభవార్త అందించారు. అమరావతి రాజధాని పనులు చేపట్టా లని ఆదేశాలు వచ్చాయన్నారు తెలిపారు. ఉద్దండరాయునిపాలెం సమీపంలో రాజధానికి ప్రధాని శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు.

# మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన మోదీ



హైదరాబాద్,జూన్ 9 ( నిజం చెపుతాం న్యూస్ )

దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం అట్టహాసంగా సాగింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధానిగా మోదీగా ప్రమాణం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి 8 వేల మంది అతిథులను ఆహ్వానించారు.

మోదీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి సార్క్ సభ్య దేశాల ప్రతినిధులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అధినేతలతో పాటు దేశ నలుమూలల నుంచి పలువురు రాజకీయ, సినీ, వ్యాపార ప్రముఖులు తరలివచ్చారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా , శ్రీలంక, భూటాన్, నేపాల్, మారిషన్, సీషెల్స్ దేశాధినేతలు హాజరయ్యారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, టీడీపీ అధినేత చంద్రబాబు, జేడీయూ నితీశ్ కుమార్, జనసేన అధినేత పవన్ కల్యాణ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, నటులు షారుక్ ఖాన్, రజినీకాంత్, ఆధ్యాత్మికవేత్త చినజీయర్ స్వామితో పాటు పలువురు ప్రముఖులు ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు.

కేంద్ర మంత్రివర్గ ప్రమాణస్వీకార నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో పాటు.. ఢిల్లీని నో ఫ్లై జోన్‌గా ప్రకటించారు. రాత్రి 11 గంటల వరకు ఈ ఆంక్షలు కొనసాగనున్నాయి.

మోదీతో పాటు కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన నేతలు వీళ్లే..

రాజ్‌నాథ్ సింగ్,అమిత్ షా,నితిన్ గడ్కరీ,జేపీ నడ్డా,

శివరాజ్ సింగ్ చౌహాన్,నిర్మలా సీతారామన్,జైశంకర్,

మనోహర్‌లాల్ ఖట్టర్,కుమారస్వామి ( జేడీఎస్),పీయూష్ గోయల్,ధర్మేంద్ర ప్రదాన్,జితన్‌రాం మాంఝీ (హిందుస్థానా అవామ్ మోర్చా),లలన్ సింగ్ (జేడీయూ), సర్బానంద సోనోవాల్, వీరేంద్రకుమార్,కింజారపు రామ్మోహన్ నాయుడు (టీడీపీ),ప్రహ్లాద్ జోషి,జుయల్ ఓరం,

గిరిరాజ్ సింగ్,అశ్వనీ వైష్ణవ్,జ్యోతిరాదిత్య సింధియా,

భూపేంద్ర యాదవ్‌గజేంద్ర సింగ్ షెకావత్, అన్నపూర్ణాదేవి (జార?ండ్),కిరణ్ రిజిజు,హర్దీప్ సింగ్,మన్‌సుఖ్ మాండవీయ,కిషన్ రెడ్డి,చిరాగ్ పాసవాన్ (ఎల్జేపీ ),సీఆర్ పాటిల్,రావ్ ఇంద్రజీత్‌సింగ్,జితేంద్ర సింగ్,అర్జున్ మేఘవాల్,ప్రతాప్ రావ్ గణపత్ రావు జాదవ్,జయంత్ చౌదరి,జితిన్ ప్రసాద్,శ్రీపాద్ యశో నాయక్,పంకజ్ చౌదరి,క్రిషన్ పాల్,రాందాస్ అఠవలే,

రామ్‌నాథ్ ఠాకూర్,నిత్యానంద్ రాయ్,అనుప్రియ పటేల్,సోమన్న,పెమ్మసాని చంద్రశేఖర్,ఎస్పీ సింగ్ బఘేల్,శోభా కరంద్లాజే,కీర్తివర్ధన్ సింగ్,బీఎల్ వర్మ,శాంతను ఠాకూర్,సురేశ్ గోపి,ఎల్ మురుగన్,అజయ్ తంప్టా,బండి సంజయ్,కమలేశ్ పాసవాన్,భగీరథ్ చౌదరి,

సతీశ్ చంద్ర దూబె,సంజయ్ సేథ్,రవనీత్ సింగ్,

దుర్గాదాస్ ఉయికె,రక్షా నిఖిల్ ఖడ్సే,సుఖాంత్ మజుందర్,సావిత్రి ఠాకూర్,తోకన్ సాహు,రాజ్ భూషణ్ చౌదరి,భూపతి రాజు శ్రీనివాస వర్మ,హర్ష మల్హోత్రా,

నిముబెన్ బంభానియా,మురళీధర్ మొహొల్,

జార్జ్ కురియన్,పవిత్ర మార్గెరెటా



## తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురికి కేంద్ర మంత్రి పదవులు..!

హైదరాబాద్,జూన్ 9 ( నిజం చెపుతాం న్యూస్ )

కేంద్రంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ కూటమి మూడోసారి ముచ్చటగా కొలువు దీరింది. ప్రధానిగా నరేంద్రమోదీ మంత్రి వర్గంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురికి చోటు దక్కింది. కేంద్రంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ కూటమి మూడోసారి ముచ్చటగా కొలువు దీరింది. ప్రధానిగా నరేంద్రమోదీ మంత్రి వర్గంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురికి చోటు దక్కింది. సికింద్రాబాద్ నుంచి గెలుపొందిన జీ కిషన్ రెడ్డి, కరీంనగర్ నుంచి ఎన్నికైన బండి సంజయ్, ఆంధ్రప్రదేశ్ నుంచి కింజారపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మలకు చోటు దక్కింది.

నరేంద్రమోదీ 2.0 క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్న జీ కిషన్ రెడ్డి మినహా అందరూ తొలిసారి కేంద్ర మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్నారు. 2019 ఎన్నికల్లో తొలిసారి కరీంనగర్ స్థానం నుంచి గెలుపొందిన బండి సంజయ్ కుమార్‌కు సహాయ మంత్రి పదవి లభించింది. తెలంగాణ నుంచి ఇద్దరు బీజేపీ నేతలకే ప్రధాని మోదీ అవకాశం కల్పించారు. 2019 ఎన్నికల్లో గెలుపొందగానే తెలంగాణ బీజేపీ శాఖ అధ్యక్షుడిగా బండి సంజయ్ నియమితులయ్యారు. కానీ, 2023 అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు ఆయనను తప్పించి, కిషన్ రెడ్డికి అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. ఆంధ్ర ప్రదేశ్ లోని శ్రీకాకుళం లోక్ సభా స్థానం నుంచి మూడోసారి గెలుపొందిన టీడీపీ నేత కింజారపు రామ్మోహన్ నాయుడు కేంద్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణం చేశారు. టీడీపీ వ్యవస్థాపక నేతల్లో ఒకరైన అచ్చెన్నాయుడు కుమారుడే రామ్మోహన్ నాయుడు.

గుంటూరు లోక్ సభ స్థానం నుంచి టీడీపీ తరపున ఎన్నికైన పెమ్మసాని చంద్రశేఖర్‌కూ సహాయ మంత్రి పదవి లభించింది. పెమ్మరాజు చంద్రశేఖర్ తొలిసారి పార్లమెంట్ కు ఎన్నికయ్యారు. ఇక బీజేపీ అభ్యర్థిగా నర్సాపురం నుంచి గెలుపొందిన భూపతిరాజు శ్రీనివాస వర్మకూ సహాయ మంత్రి హోదా లభించింది. భూపతి రాజు శ్రీనివాసవర్మ కూడా పార్లమెంటుకు ఎన్నికవ్వడం ఇదే తొలిసారి.

## చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి కేసరపల్లి సిద్ధం..

హైదరాబాద్,జూన్ 9( నిజం చెపుతాం న్యూస్ )

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారానికి కేసరపల్లి సిద్ధమవుతోంది. 11 ఎకరాల స్థలంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు భారీ భద్రతా ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఐదుగురు ఐఏఎస్ అధికారుల నేతృత్వంలో ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. సభా వేదిక, సీటింగ్, భద్రత, పార్కింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నారు. ఈ



కార్యక్రమానికి సెలబ్రిటీలతో పాటు లక్ష మందికి పైగా వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. 80 వేల మందికి సీటింగ్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## పెట్టుబడి సాయం పై నోరు మెదపరేం

### రేవంత్ ను నిలదీసిన హరీశ్ రావు

హైదరాబాద్,జూన్ 9( నిజం చెపుతాం న్యూస్ )

పంట పెట్టుబడి సాయం రైతులకు తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం విడుదల చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. వానాకాలం వచ్చినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని మండిపడ్డారు. ఆదివారం నంగునూరు మండలం అక్కేనపల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్ మొట్ట మొదటి క్రాఫ్ కటింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జూన్ 2021 లో నంగునూరు మండలం రామచంద్రపురం గ్రామంలో ఈ పంటను మొదటి సారి వేయడం జరిగిందని గుర్తు చేశారు. మూడేళ్ల క్రితం అయిల్ ఫామ్ సాగు ప్రారంభించామని, ఎల్లారెడ్డి పొలంలో మొదటి ఆయిల్ ఫామ్ మొక్క నాటామని, నాగేందర్ పొలంలో మొదటి పంట కోసుకుంటున్నామన్నారు.

**ఆయిల్‌పాం సాగు.. భలే బాగు**

ఆయిల్ ఫామ్ పంట అంటే చాల మంది రైతుల్లో అనుమానాలు ఉండేవని, ఖమ్మం సహా ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో రైతులు ఎన్నో లాభాలు పొందుతున్నారని కొనియాడారు. తెలంగాణలో కూడా రైతులు లాభం పొందాలని ఇక్కడ ప్రారంభం చేశారని, ఆయిల్ పామ్ ప్రకృతి ప్రసాదించిన వరమని, రైతులు ఎదగడానికి దోహదపడుతుందని, ఇది చాలా సులువైన పంట కావడంతో స్థిరమైన ఆదాయం రావడంతో పాటు ఏడాది అంతా లాభమే వస్తుందన్నారు.

## పోలీసుల డేటా చోరీకి కేసులో హ్యాకర్ అరెస్ట్ : డీజీపీ రవిగుప్తా

హైదరాబాద్,జూన్ 9(( నిజం చెపుతాం న్యూస్ )

రాష్ట్ర పోలీస్‌శాఖ సైబర్ సెక్యూరిటీ- బ్యూరో హాక్ఐ, టీఎస్ కాప్ అప్లికేషన్ డేటా చోరీ కేసులో హ్యాకర్ ఢిల్లికి చెందిన హ్యాకర్ జితిన్‌కుమార్‌ను అరెస్టు చేసినట్లు డీజీపీ రవిగుప్త ప్రకటించారు. టీఎస్ కాప్,ఎస్ఎమ్ఎస్ సేవలకు సంబంధించి యాప్‌లు హ్యాక్‌కు గురైన వెంటనే కేసు నమోదు చేశామని తెలిపారు.

ఈక్రమంలో ఈ కేసు దర్యాప్తు భాగంగా టీజీసీఎస్‌బీ అధికారులు ఢిల్లికి వెళ్లి చోరీ చేసిన డేటాను ఆన్‌లైన్‌లో విక్రయానికి పెట్టిన నిందితుడు జితిన్‌కుమార్‌ను గుర్తించి అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. గ్రేటర్ నోయిడాలో నిందితుడిని అదుపులోకి తీసుకుని ట్రాన్సిట్ రిమాండ్‌పై హైదరాబాద్‌కు తీసుకొస్తున్నట్లు వివరించారు. హ్యాకర్ చోరి చేసిన వివరాలను డేటాబ్రీచ్‌ఫోరంలో 150 డాలర్లకు అమ్మకానికి పెట్టాడని, డేటా కొనుగోలుదారులు తనను సంప్రదించడానికి టెలిగ్రామ్ ఐడీలు అందించాడన్నారు. యూపీకి చెందిన జితిన్ ఢిల్లిలోని గ్రేటర్ నోయిడా కేంద్రంగా హ్యాకింగ్‌లకు పాల్పడుతున్నాడన్నారు. నిందితుడు తన ఆచూకీ కనుగొనకుండా జాగ్రత్తలు తీసుకున్నాడని అయితే సాంకేతిక పరిజ్ఞానంతో అతన్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. హ్యాకర్ జితిన్‌పై గతంలోనూ సైబర్ కేసులున్నాయని, ఢిల్లిలోని ద్వారక పోలీస్‌స్టేషన్‌లో 2023లో సైబర్ నేరాలకు పాల్పడ్డారన్నారు. గత ఏడాది నిందితుడు ఆధార్ కార్డుల డేటాను, ఇతర ఏజెన్సీల సమాచారాన్ని చోరీ చేశాడన్నారు.



## ప్రశాంతంగా గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష

హైదరాబాద్: జూన్ 9( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష పరీక్ష కొనసాగుతున్నది.. నేటి ఉదయం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ పరీక్ష జరగనుంది. మొత్తం 897 పరీక్ష కేంద్రాల్లో 4.03 లక్షలమంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. ఇది ఇలా ఉంటే గ్రూప్ 1 సర్వీస్‌లోని 563 పోస్టుల భర్తీకి ఈ నోటిఫికేషన్ విడుదలైంది. దీనిలో డిప్యూటీ కలెక్టర్, జిల్లా రిజిస్ట్రార్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్, జిల్లా పంచాయితీ రాజ్ ఆఫీసర్, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ వంటి పోస్టులున్నాయి.

రాజన్న జిల్లాలో 15 పరీక్ష కేంద్రాలు పరీక్ష

10 గంటలకు పరీక్షా కేంద్రాల గేట్లను మూసివేసిన అధికారులు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రూప్ వన్ పరీక్ష ప్రారంభమైంది. జిల్లాలోని గ్రూప్ -1 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాటు చేసామని, పరీక్ష కేంద్రాల వద్ద ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి, రూట్ లలో ఎస్ఐ స్థాయి అధికారిని నియమించామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించి బందోబస్తులో ఉన్న అధికారులకు పలు సూచలు చేశారు. ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రఘుపతి, ఏఐ మాధుకర్ ఉన్నారు.

గ్రూప్ వన్1 ప్రిలిమినరీ పరీక్షలు జూన్ 9 న ఆదివారం మొదలయ్యాయి. ఉదయం 10:30 గంటల నుంచి 1 గంట వరకు పరీక్షను నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల వరకే పరీక్షా కేంద్రాలలోకి వెళ్లాల్సి ఉంది. దీనితో, పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు ముందే చేరుకుని, సీటింగ్ ఏర్పాట్లను చుసుకుని, పరీక్షా హాల్లకు పరుగులెత్తారు. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా 69,727 మంది అభ్యర్థులు గ్రూప్ 1 పరీక్షలు రాయనున్నారు. ఇందుకు గాను జిల్లా యంత్రాంగం 105 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను విధించారు.



## ఉత్కంఠ పోరులో పాకిస్థాన్‌పై భారత్ విజయం..

హైదరాబాద్,జూన్ 9 ( నిజం చెపుతాం న్యూస్ )

టీ20 ప్రపంచకప్‌లో భాగంగా నేటి జరిగిన దాయాదులపోరులో భారత జట్టు విజయం సాధించింది. లో స్కోరింగ్ మ్యాచ్ అయినప్పటికీ మ్యాచ్ హోరాహోరీగా సాగింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా భారీ స్కోరు విఫలమైంది.. అయితే ఆ తర్వాత డిఫెండింగ్‌లో రాణించింది. దీంతో 120 పరుగుల టార్గెట్‌తో చేజింగ్‌కు దిగిన పాక్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 113 పరుగులకే పరిమితమైంది. ఫలితంగా టీమిండియా 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇక ఈ విజయంతో గ్రూప్-ఎలో ఉన్న టీమిండియా నాలుగు పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది.

# సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి



వలిగొండ జూన్ 9 (నిజం చెపుతాం)

మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఎన్నికల కోడ్ ముగిసినందున కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 250 గజాల ఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ మిగతా రాయితీలు ఇచ్చి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే 250 గజాల ఇంటి స్థలంతో పాటు 25 వేల పెన్షన్ వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ చాంద్ పాష శీలం స్వామి గంధమల్ల మల్లమ్మ బాలయ్య నోముల శంకర్ సురుపంగా గణేష్ ఎక్కలదేవి శీను మంటి రమేష్ కదిరేణి స్వామి ఐటిపాముల పుష్ప మంటి లింగం మంటి శంకర్ మునుకుంట్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ఫలితాల్లో జరిగిన అక్రమాలపై సిబిఐ విచారణ చేపట్టాలి



- **67 మంది విద్యార్థులకు వందకు 100 శాతం మార్కుల పై అనుమానాలు**
- **బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ డిమాండ్**

రాజాపేట,జూన్ 9(నిజంచెపుతాం) దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్లకు నిర్వహించిన నీట్ పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో,కేంద్ర ప్రభుత్వం సిబిఐతో సమగ్ర విచారణ జరిపించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంబిబిఎస్,బి డి ఎస్,బిఏఎంఎస్, తదితర కోర్సు ల్లో చేరేందుకు మే 5 న నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో కాపీయింగ్ జరిగిందన్న అనుమానాలు వస్తున్నాయన్నారు.గత సంవత్సరం720 మార్కులకుగాను720 మార్కులు ఇద్దరు విద్యార్థులు సాధిస్తే ఈసారి 67 మంది విద్యార్థులకు 100 శాతం మార్కులు రావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు అవకతవకలు జరిగాయని అనుమానం వ్యక్తం చేస్తున్న తరుణంలో సమగ్ర విచారణ చేపట్టి అక్రమార్కులను కఠినంగా శిక్షించాలని జూక%శీ%టి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

**ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**



రాజపేట,జూన్9(నిజంచెపుతాం)

మండలకేంద్రంలో శ్రీ భూదేవి శ్రీదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవము ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్లఅయిలయ్య పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి సంవత్సరం నేస్తం ఫౌండేషన్ వారు ఈ కళ్యాణంనిర్వహిస్తున్నారు.సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.అదేవిధంగా ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున తాను సొంతంగా సహకరిస్తారని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో ఉండాలన్నారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, నేమిలా కేదారి గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంజ నరేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మోటకొండూరు: జూన్ 09(నిజం చెపుతాం)

మోటకొండూరు మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని మానసవిద్యామందిర్ లో 2009 -10 బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.15 సంవత్సరాల క్రితం విడిపోయిన స్నేహితులు అందరు కలిసి సంతోషంగా పాఠశాల ఆవరణ అంతా కలియ తిరుగుతూ చిన్న నాటి స్మృతులను గుర్తుకు చేసుకుని ఆనాడు తమకు ఓనమాలు నేర్పిన గురువులను సన్మానించి తమ గౌరవాన్ని చాటుకున్నారు.వివిద హోదాల్లో స్థిరపడిన వారు తమ బాల్యాన్ని గుర్తు చేసుకొని మాట్లాడారు.తదనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల మాజీ కరస్పాండెంట్ సామ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ..విద్యాభ్యాసం పూర్తి అయిన తరువాత ఎక్కడెక్కడో స్థిరపడిన విద్యార్థులంతా ఒక వేదికపైకి వచ్చి కలుసుకోవడం అభినందనీయం అన్నారు.అమ్మానాన్న తొలి గురువులైతే తర్వాత స్థానం ఓనమాలు నేర్పిన గురువులదే అన్నారు.ఈ కార్యక్రమంలో ఆనాటి గురువులు నిమ్మ శేఖర్ రెడ్డి,సామ నిర్మల,నిమ్మ లత,మదార్,వెంకటేష్ , శ్రీకాంత్,సంతోష్ మరియు పూర్వ విద్యార్థులు మణికాంత్ రెడ్డి, వెంకటేష్, దేవేందర్,మమత,అనూష , ఉపేందర్, సురేష్,మాధవి, శ్రీకాంత్,కీర్తి,మహేందర్ శృతి,శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో అర్బన్ కాలనీ

- **ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా గుర్తింపు**
- **ఎన్నికల సమయంలో తప్ప మిగతా సమయంలో కనిపించని ప్రజాప్రతినిధులు**
- **ఎండి.జహంగీర్ (సిపిఎం జిల్లా కార్యదర్శి)**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 09(నిజం చెపుతాం)

ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా గుర్తింపు పొందిన అర్బన్ కాలనీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. ఆదివారం సిపిఎం భువనగిరి మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో అర్బన్ కాలనీ సందర్శించి అనంతరం వారు మాట్లాడుతూ...మున్సిపల్ పరిధిలోని మొదటి వార్డు అయిన అర్బన్ కాలనీ సమస్యలకు నిలయంగా మారి కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. పాలకులు మారుతున్న అర్బన్ కాలనీవాసుల జీవితాలు మారడం లేదని అన్నారు. కాలనీకి డ్రైనేజీ సౌకర్యం లేక,మంచినీటి సౌకర్యం లేక రోజువారి కార్యక్రమాల కోసం వాడుకునే నీటిని రోడ్లమీద వదలడం వల్ల నీరంతా ఒకే చోట చేరి మురికి కుంటలాగా మారి దోమలు అధికమై రాత్రి సమయంలో దోమలతో కాలనీ మొత్తం గడపవలసిన పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే స్టేషన్ నుండి అర్బన్ కాలనీకి వెళ్లే అండర్ గ్రౌండ్ రోడ్డు గతంలో ఎన్నికల సమయంలో మరమ్మత్తులు చేసినట్టుగా చేసి ఇప్పటి వరకు దాన్ని పూర్తి చేసిన పరిస్థితి లేదని, రాత్రి సమయాలలో మహిళలు నిత్యవసరాల వస్తువుల కోసం రోడ్డు దాటి భువనగిరి పట్టణ కేంద్రానికి వచ్చే పరిస్థితి లేదని అన్నారు. రాత్రి సమయంలో ఆరోగ్యపరమైన సమస్యలు వస్తే రైల్వే గేట్ ఉండడం తొందరగా హాస్పటల్ కు చేరుకోలేక చికిత్స అందక అనేక మంది ప్రాణాలు పోయిన పరిస్థితి ఉందని వారు అన్నారు. గతంలో కాలనీ నిర్మాణం చేస్తున్న క్రమంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ ను నామ మాత్రపు మరమ్మత్తులు చేసి కాలనీలో జనాభా పెరిగిన ఇప్పటి వరకు నూతనంగా జనాభాకు అనుగుణంగా వాటర్ ట్యాంకును ఏర్పాటు చేసిన పరిస్థితి లేదని, అదేవిధంగా డ్రైనేజీ ఏర్పాటుచేసిన నైపుణ్యం కలిగిన ఇంజనీరు సలహా లేకపోవడం వల్ల వర్షాలు వస్తే ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచి చిన్నపాటి చెరువులాగా అర్బన్ కాలిని అంతా మారే పరిస్థితి వస్తుందని వారన్నారు. సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడు లేడని వారు అన్నారు. వెంటనే అర్బన్ కాలనీ సమస్యలు జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులు గుర్తించి సమస్యలు పరిష్కారం చేయాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో దఫళ వారి కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. వీరితోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ,పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్,పట్టణ కార్యదర్శులకు సభ్యులు బందెల ఎల్లయ్య, మాతయ్య,ఓవల్ దాస్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బి.జే.పీ హ్యాట్రిక్ అధికారం సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసిన బీ.జే.వై.ఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్



ఆలేరు జూన్ 9 (నిజం చెపుతాం)

భారతదేశాన్ని సమర్థవంతంగా పరిపాలించి కాపాడగలిగిన ఏకైక నాయకుడు దేశానికి శ్రీ రామరక్ష మోదీ అని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్ అన్నారు.దేశంలో మూడవ సారి ప్రధాన మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన సంధర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఆదివారం నాడు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం శంకర్ మాట్లాడుతూ ఇండియా కూటమి రాహుల్ గాంధీ నాయకత్వంలో అధికారాన్ని పొందేందుకు ఎన్ని కుట్రలు చేసినా దేశ ప్రజలు పట్టించుకోలేదని తెలిపారు.మూడవ సారి ప్రధాన మంత్రి పదవిని మోదీ చేపడుతుండడం పట్ల దేశంతో పాటు ప్రపంచ దేశాలు హర్షాలు వ్యక్తమవుతున్నాయని,రాబోయే ఐదేళ్లలో మోదీ సారథ్యంలో భారతదేశం అగ్ర దేశంగా రూపొందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# తీన్మార్ మల్లన్నకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**సోషల్ మీడియా కన్వీనర్ సంఘపాక సతీష్**



ఆత్మకూర్(ఎం) జూన్ 9 (నిజం చెపుతాం) నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా గెలిచినా సందర్భంగా వారికి శుభాకాంక్షలు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్క పట్టభద్రులకి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన పల్లెర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సంఘపాక సతీష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక పట్టభద్రులచే ఎన్నుకోబడిన ప్రజా నాయకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విద్యార్థుల ఉద్యోగస్తుల సమస్యల మీద మీ గళాన్ని వినిపిస్తారని ఆశిస్తున్నాం అని తెలిపారు

# 1994-95 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చౌటుప్పల్,జూన్9 (నిజంచెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ ఆవరణలో 1994-95 బ్యాచ్ కి చెందిన పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. వేదికపై తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వానించి వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు తమ గురువుల చేత జ్యోతి ప్రజ్వలన చేయించి తమ కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా అలనాటి తరగతి గదిలో చేసుకున్న చిలిపి చేష్టలను, మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. మరియు ఆటపాటలతోసందడి చేశారు.ఈ కార్యక్రమంలో గురువులు బిఎన్ రెడ్డి,వనం అంజయ్య, భీమిడి మోహన్ రెడ్డి, ఎండి అబ్దుల్ బాయ్,కానుగుల వెంకటయ్య,నవనీత రావు సార్లు పాల్గొన్నారు. మరియు విద్యార్థులు కేతిరాజు గోపాల్, పోలోజు అనిల్, సిలువేరు ముత్యాలు, అంతటి బాలరాజు, కొయ్యడ శేఖర్, కొయ్యడ జంగం గౌడ్, కొంపెల్లి బిక్షమయ్య, గ్యార కృష్ణ,ఫకీర్, నిడనూరి గణేష్,ఎల్. బాలమణి,కే. విజయలక్ష్మి, డి.రజిని,డి.జానకి,పి. పద్మ,ఎస్.వసంత, ఎన్.మంజుల,బి జయమ్మ,వి.శారద మరియు అలనాటి పలు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# త్వరలోనే రాజపేటకు జ్యోతిరావు పూలే పాఠశాల తరలింపు



ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

రాజాపేట,జూన్ 9(నిజంచెపుతాం)

రాజపేట మండల కేంద్రానికి త్వరలోనే జ్యోతిరావు పూలే పాఠశాలను తరలించనున్నట్లు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. ఆదివారం రాజపేటలోని వినియోగంలో లేని ఎస్సీ బాలికల హాస్టల్ ను ఆయన పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాలుగా హాస్టల్ భవనం వినియోగంలో లేకపోవడంతో తాత్కాలిక మరమ్మతులు చేసి రాజపేటకు మంజూరి అయిన ఆలేరులో కొనసాగుతున్న జ్యోతిరావు పూలే పాఠశాలను తరలించనున్నట్లు చెప్పారు. అందుకోసం సంబంధిత అధికారితో వెంటనే ఫోన్ లో మాట్లాడి మరమ్మత్తుల నిమిత్తం అవసరమయ్యే వివరాలకు సంబంధించిన ప్రతిపాదనలు మూడు రోజుల్లో సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు మంజూరు చేసి మరమ్మత్తులు చేపట్టి రాజపేటకు జ్యోతిరావు పూలే పాఠశాలను తరలించనున్నట్లు బీర్ల ఐలయ్య తెలిపారు. దీంతో అక్కడున్న ప్రజలందరూ నాయకులు, అన్ని పార్టీల వారు బీర్ల అయిలయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించిన అఖిలభారత యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 09(నిజం చెపుతాం)

భువనగిరి పార్లమెంట్ సభ్యుడిగా భారీ మెజారిటీతో విజయం సాధించిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఆదివారం నాడు ఢిల్లీలోని యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.గతంలో 2007 నుండి 2009 వరకు అఖిలభారత యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా,ప్రధాన కార్యదర్శిగా పని చేసిన చామల కిరణ్ కుమార్ రెడ్డి.18వ లోక్ సభకి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో ఎంపీగా గెలుపొందిన శుభ సందర్భంగా వారిని ఢిల్లీలోని అఖిలభారత యువజన కాంగ్రెస్ జాతీయ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆఫీస్ బేరర్లు అందరూ ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు.



# ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు తగదు

**కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న**



తుంగతుర్తి జూన్ 9 (నిజం చెపుతాం)

తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రజా పాలన కొనసాగిస్తున్న శాసనసభ్యులు మందుల సామెల్ కు వస్తున్న ఆదరణను చూసి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి 10 సంవత్సరాల వ్యవధిలో చేసిన అవినీతి ఇసుక దందాలను ఎండగడుతూ ప్రజల ఆశీస్సులతో భారీ మెజార్టీతో గెలవడమే కాకుండా ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి తనకంటే ఎక్కువ మెజార్టీ తీసుకువచ్చి అధిష్టానం ఆశీస్సులు పొందుతున్న రైతుల పక్షపాతి మందుల సామేల్ కు వచ్చే ఆదరణను చూసి ఓర్వలేక దుష్ప్రచారాలు చేయడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితోనే యాదాద్రి పవర్ ప్లాంట్ కు ఇసుకను తీసుకెళ్తున్నారని, అది తెలియని కొంతమంది వ్యక్తులు వారి ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడడం సరికాదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఉన్న వ్యక్తి ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన దగ్గర నుండి వారంలో ఐదు రోజులు నియోజకవర్గ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకునీ ప్రజాపాలన అందిస్తున్నటువంటి పేద ప్రజల వ్యక్తి మన ఎమ్మెల్యే అని అన్నారు. ఇప్పటికైనా పసలేని అబద్ధాల ఆరోపణలు మానుకొని ప్రజలకు నిజాలు చెప్తే బాగుంటుందని అప్పుడే ప్రజలు మిమ్మల్ని, మీ పార్టీని విశ్వసిస్తారని, లేనియెడల అబద్దాలతో పబ్బం కడుక్కునే మీకు ప్రజాస్వామ్య బద్ధంగా తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, జిల్లా నాయకులు దాసరి శ్రీను, బొంకురి నాగయ్య, వేణు, అరుణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గరిడేపల్లి జూన్ 9 (నిజం చెపుతాం)

గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991?92 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 32 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో ఆత్మీయంగా పలుకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని సంతోషంగా గడిపారు. విందు, వినోదాలతో సాయంత్రం వరకు సందడిగా గడిపారు. నాటి ఉపాధ్యాయులు ఎస్కే జానిమియా, వీరారెడ్డి, రామినేని సత్యం, మధు లను పూర్వ విద్యార్థులు సన్మానించారు. పూర్వ విద్యార్థులు సీఐ సంధ్యాల సైదులు, మాశెట్టి శ్రీహరి, సంధ్యాల బక్కయ్య, బట్టిపల్లి శ్రీహరి, సలిగంటి నాగయ్య, జక్కి నర్సయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- **జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు 50 వేల విలువగల సామాగ్రిని పంపిణీ.**
- **పాఠశాలలో చదివి ఎదిగి పాఠశాలకు సహకారం అందించడం మా అదృష్టం.**

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 9 నిజం చెపుతాం

జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో1983-1984 లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి జీవితములో ఎదిగి తిరిగి పాఠశాలకు తమ వంతు సహకారంగా 50వేల రూపాయల విలువగల కంప్యూటర్ డ్రమ్స్ ను పాఠశాలకు పంపిణీ చేసి ఒకరుకొకరు మాట్లాడుకుంటూ తమ జీవితంలో జరిగినటువంటి అనుభవాలను తెలుపుకుంటూ ఆనాడు పాఠశాలలో విద్యాభ్యాసం నేర్పిన ఉపాధ్యాయులను శాలువా మెమొంటాలతో ఘనంగా సన్మానించి, ఆటపాటలతో మరొకమారు విద్యార్థులు మునిగిపోయారుకార్యక్రమంలో పూర్వపు విద్యార్థులైన సంకినేని గోపాలరావు మద్ది కుంట్ల ఎల్లయ్య. రచ్చ చంద్రమౌళి రుద్ర వెంకన్న పొద్దున ఉప్పలయ్య పోలేపాక వీరమల్లు చిన్ననాటి మిత్రులు, గురువులు పాల్గొన్నారు.

# దేశీ కోర్సు డీలర్లు రైతులకు సరైన సూచనలు అదించడానికి కృషి చేయండి

శ్రీధర్ రెడ్డి సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి


గరిడేపల్లి జూన్ 9 (నిజం చెపుతాం )




ఉపకరణాల డీలర్లు దేశీ కోర్సు లో నేర్చుకున్న విషయాలను రైతులకు తెలియజేసి వారి దిగుబడులను పెంపొందించటానికి కృషి చేయాలని సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు కెవికె గడ్డిపల్లి లో దేశీ కోర్సు 2022 -23 బ్యాచ్ ముగింపు కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరై డీలర్లను ద్దేశించి ప్రసంగించారు. దేశి కోర్స్ పూర్తి చేసుకొన్న ఉపకరణాల డీలర్లు తమ దగ్గరికి వచ్చే రైతులకు అయా పంటలలో వాళ్ళు ఎదురుకొంటున్న సమస్యలను గుర్తించి సరైన మందలను సిఫారసు చేయడం నాణ్యమైన రసాయన ఎరువులు పురుగు మందులు అందించి అధిక దిగుబడులను సాధించడానికి కృషి చేయాలని కోరారు. గడువు దాటినా మందులను ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మ వద్దని న్యాయ బద్దంగా వ్యవహరించాలని సూచించారు. రసాయన ఎరువుల తో పాటు సేంద్రీయ జీవన ఎరువుల వాడకం పై రైతులకు అవగాహన కల్పించి తద్వారా భూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తోడ్పడాలని సూచించారు. తదుపరి కెవికె సీనియర్ సైంటిస్ట్ అండ్ హేడ్ డి. నరేష్ మాట్లాడుతూ దేశీ కోర్సు డీలర్లు ఇక్కడ నేర్చుకొన్న అంశాలను రైతులకు విస్తరింప చేయటానికి గాను తగు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానము నుపయోగించి అందించాలని కోరారు. గత 48 వారాలుగా నిర్వహించిన అంశాలపై పున సమీక్షించి డీలర్లకు వివరించారు. ఈ సందర్భంగా దేశీ కోర్సు పూర్తి చేసుకొన్న కొంత మంది డీలర్లు తమ తమ అనుభవాలను తెలియజేస్తూ ఈ దేశీ కోర్సు వల్ల వివిధ పంటల సాగులో ఆచరించ వలసిన మేలైన యాజమాన్య పద్ధతులు, మిశ్రమ పంటల సాగు, సమగ్ర వ్యవసాయ విధానాలు, సేంద్రీయ జీవన ఎరువుల వినియోగం వల్ల కలిగే లాభాల గురించి తెలుసుకోగలిగామని ఈ అంశాలను రైతులకు విస్తరింప చేస్తున్నామని తెలిపారు. దేశీ కోర్సు ఉపకరణాల డీలర్లకు ఎంతో మేలు చేస్తుందనీ దేశీ కోర్సు ఫెసిలిటేటర్ పి. శంకర్ రావు అన్నారు. ఈ సందర్భంగా దేశీ కోర్సు విజయవంతంగా పూర్తి చేసుకొన్న అభ్యర్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేయడం జరిగింది. దేశి కోర్స్ పూర్తి చేయటానికి తోడ్పడిన శ్రీధర్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిని శాలువా పూల మాలలతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో కెవికె శాస్త్రవేత్త డి.నరేష్, దేశీ కోర్సు ఫెసిలిటేటర్ పి. శంకర్ రావు మరియు 40 మంది డీలర్లు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

వ్య. కా. సం. నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



గరిడేపల్లి జూన్ 9 (నిజం చెపుతాం)

పని ప్రదేశాల్లో ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని తెలంగాణలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారంనాడు ఆయన గరిడేపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జడ వెంకన్న ప్రజానాట్యమండలి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉపాధి పనులు విస్తృతంగా నడుస్తున్నాయని ఈ సీజన్ లో తీవ్రంగా ఎండలు ఉన్న నేపథ్యంలో ఉపాధి కూలీలకు తాగునీరు టెంట్లు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్ లు అందుబాటులో ఉంచాలని గర్భిణీలకు వికలాంగులకు వారు చేయగలిగిన పనులు మాత్రమే చూపించాలని ఆయన అధికారులను కోరారు. ఉపాధి కూలీలతో ఉదయం ఏడు గంటల నుంచి పదిన్నర గంటల వరకు మాత్రమే పనిచేయించాలని 10:30 తర్వాత విపరీతంగా ఉన్న ఎండ ఉన్నందువల్ల ఉపాధి కూలీలకు వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నదని ఉపాధి కూలీలకు గ్రామం నుంచి పని ప్రదేశ%శీ% వరకు రవాణా సౌకర్యం కల్పించాలని పనికి ముందు ఫోటో అప్లోడ్ ఆ తర్వాత పని అయిపోయాక ఫోటో అప్లోడ్ చేసే విధానానికి కేంద్ర ప్రభుత్వం స్వస్తి పలకాలని ఉపాధి కూలీల పట్ల కేంద్ర ప్రభుత్వం కక్షపూరిత వైఖరిని అవలంబిస్తోందని తమ వ్యవసాయ కార్మిక సంఘం అట్టి వైఖరిని తీవ్రంగా ఖండిస్తుందని, ప్రతి ఉపాధి కూలీకి కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600 రూపాయల వేతనం చెల్లించాలని ఈ సంవత్సరం వర్షాలు లేనందున భూములు గట్టిపడి ఉపాధి కూలీలు పనిచేయడం కష్టతరంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కూలీలు ప్రమాదవశాత్తు మరణిస్తే 20 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియో ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో వ్యవసాయ కార్మికులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఉపాధి కూలీలను గుర్తించి 50 సంవత్సరాల నిండిన వ్యవసాయ కార్మికులకు నెలకు 5000 రూపాయల పెన్షన్ అందించాలని, పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, ప్రతి సారి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి అధిక నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఊర్ల గొండ గట్టు మైసమ్మ తల్లి జాతర



కోదాడ,జూన్09(నిజం చెపుతాం)

మోతే మండలం ఊర్ల గొండ గ్రామంలో గట్టు మైసమ్మ జాతర వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ డెలికేట్ సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు కోదాడ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు మోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మోతే జడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు మాజీ సింగిల్ విండో చైర్మన్ మైనంపాటి గురవారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కేఎల్ఎన్ ప్రసాద్ గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఇద్దయ్య గౌడ్ మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కోదాడలో నింగికంటిన బిజెపి శ్రేణుల సంబురాలు

- **నరేంద్ర మోడీ హ్యాట్రిక్ కొట్టి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయడం పట్ల సంబురాలు-**
- **కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు క్యాబినెట్ మంత్రి పదవులు ఇవ్వడం పట్ల సంబరాలు-**
- **పట్టణంలో భారీ ర్యాలీ, బాణాసంచా, స్వీట్ల పంపిణీ-**



కోదాడ,జూన్09(నిజం చెపుతాం)

దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ హ్యాట్రిక్ కొట్టి ప్రమాణస్వీకారం చేయడం పట్ల కోదాడ బిజెపి శ్రేణులు భారీగా సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని రంగా థియేటర్ ఎదురుగా బాణాసంచా చేసి భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ జెండాలతో మోడీ చిత్రపటాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. పట్టణ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. కేంద్ర మంత్రులుగా కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు, ప్రమాణ స్వీకారం చేయడం పట్ల ఆనంద ఉత్సవాలు వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, సుస్థిర పాలన బిజెపి తోనే సాధ్యమని దేశ ప్రజలు మళ్ళీ బిజెపికి పట్టం కట్టారు అన్నారు.మోడీ తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపికి భరోసా ఇచ్చిన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో నెంబర్ వన్ గా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల నారాయణ, ఓరుగంటి కిట్టు, ఓర్సు లింగరాజు, యధా రమేష్, పిడతల వెంకటేశ్వర్లు, జల్లా జనార్ధన్, రవి,బిజెపి కార్యకర్తలు ,జనసేన కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన యాదాద్రి



ఉచిత దర్శనానికి 3 గంటలు, ప్రత్యేక దర్శనానికి గంటన్నర సమయం

యాదగిరిగుట్ట,జూన్9(నిజంచెపుతాం)

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది.వేసవి సెలవులు ముగుస్తుండడంతో స్వామివారి దర్శనానికి భక్తుల తాకిడి పెరిగింది.తెల్లవారు జామునుంచే భక్తులు రద్దీ పెరుగుతూనే ఉంది.దీంతో క్యూలైన్లలో బారులుతీరారు.దీంతో స్వామివారి ఉచిత దర్శనానికి 3 గంటలు,ప్రత్యేక దర్శనానికి సుమారు గంటన్నర సమయం పట్టింది. ప్రధాన ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది.ఈ క్రమంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో భాస్కర్ రావు తెలిపారు.

## ప్రధాని గా నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారం చేయుచున్న సందర్భంగా సీట్లు పంచిపెట్టిన చౌటుప్పల్ బిజెపి శ్రేణులు

చౌటుప్పల్,జూన్9 (నిజంచెపుతాం):



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండల పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నరేంద్ర మోది ముచ్చటగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా భారీ ఎత్తున ర్యాలీ తీయడం తో పాటు స్వీట్ల పంపిణీ కార్యక్రమం,భారీ ఎత్తున టపాసులు కాల్చరు.ఈ కార్యక్రమంలో బిజెపి మునుగోడు కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణగొని శంకర్, బత్తుల జంగయ్య గౌడ్,గుజ్జుల సురేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు చినుకని మల్లేశం యాదవ్, మున్సిపాలిటీ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి,11వ వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, ఆలే నాగరాజు,ఆలే చిరంజీవి, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి వనం ధనుంజయ,బడుగు వెంకటేశం గౌడ్, పాలకుర్ల జంగయ్య గౌడ్,కడారి ఐలయ్య,కారెంకొండ అశోక్,గోశిక పురుషోత్తం,కాసుల వెంకటేశం,భోగ రామచంద్రం,ఫకీరు, శ్రీనివాస్ రెడ్డి, మిరియాల రవి, కడవేరు పాండు, బడుగు కృష్ణ, అమృతం దశరథ, గుర్రం రవీందర్, తూర్పునూరి లక్ష్మణ్, గోషిక భవనా ఋషి మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలు వద్దు-ప్రభుత్వ పాఠశాలలే ముద్దు-

వత్తిడి లేని విద్య-వికాసానికి పునాది-

కోదాడ రూరల్,09(నిజం చెపుతాం)




దేశ భవిష్యత్తు తరగతి గదులలోనే నిర్మితమవుతుంది కాల అనుగుణంగా వచ్చే మార్పులకు అనుగుణంగా సమాజ నిర్మాణంలో విద్యే శక్తివంతమైన ఆయుధము అనే భావనతో రాష్ట్ర ప్రభుత్వం పేద దళిత వెనుకబడిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని భావనతో ఆంగ్ల భాషలో విద్యా విధానం ప్రవేశపెట్టింది దానిలో భాగంగానే మన పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వరకు ఆంగ్ల భాషలో బోధన కలదు తొగర్రాయి గ్రామ ప్రజలందరికీ నమస్కారములు రండి రారండి,మేల్కొనండి,మన పిల్లలను మన ప్రభుత్వ పాఠశాలలో చేర్పిద్దాం విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేద్దాం మన పాఠశాలలో ప్రత్యేకతలు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే అంకితభావం, క్రమశిక్షణతో కూడిన బోధన ఇంగ్లీష్ మీడియం లో విద్య బోధన స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత పాఠ్య పుస్తకములు నోటు పుస్తకాలు పంపిణీ ఉచిత మధ్యాహ్న భోజనం ఒత్తిడి లేని విద్య ఆరోగ్యం కోసం ఆటలు మహిళలకు కరాటే,కంప్యూటర్ ల్యాబ్,డిజిటల్ విద్య, పాఠశాల గ్రంథాలయము, బాలికలకు విడివిడిగా టాయిలెట్స్, ఇంకా ఎన్నో సదుపాయలు ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలకు ఎక్కువ సంఖ్యలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో పంపించి ఈ యొక్క బడిబాట కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటూ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులతోపాటు తోటి ఉపాధ్యాయులైన, సాజిద్ఆలీ, అంజయ్య, సుధాకర్, యాజధాని, ఉపేందర్, మణి కుమారి, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు కొండంత అండ "టైగర్ నల్లమిల్లి"



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)జూన్ 9.. నిజం చెపుతాం న్యూస్...

అనేక ఆటుపోట్లు ఎదుర్కొని ప్రజాక్షేత్రంలో ఘన విజయంతో విజేతగా నిలిచిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నేడు రాష్ట్ర రాజకీయాల్లో సుపరిచిత నాయకుడిగా మారారు. కార్యకర్తలకు కొండంత అండగా ఉంటారని నల్లమిల్లికి నియోజవర్గంలోనే గాక రాష్ట్ర వ్యాప్తంగా పేరు ఉంది. కార్యకర్తలను పేరు పేరునా చిరునవ్వు తో పలకరించడం నల్లమిల్లికే దక్కిందని ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.జెండా మోసిన ప్రతీ కార్యకర్త నల్లమిల్లి మనసులో ఎప్పుడు ఉంటారని ఆయన అనుచరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక కార్యకర్తలే కాకుండా సుదూర ప్రాంతంలో ఉండే వారు కూడా నల్లమిల్లి అంటే ఆత్మీయభావంతో స్వాగతిస్తారు.అందుకే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని టైగర్ నల్లమిల్లి అని సంభోదిస్తూ ఉంటారు .ఈ సందర్భంగా రాబోయే కొత్త ప్రభుత్వంలో నల్లమిల్లికి ఉన్నత స్థానం దక్కాలని నల్లమిల్లి సైన్యం కోరుకుంటుంది..

## ముగిసిన శనీశ్వర స్వామి వార్షికోత్సవ వేడుకలు



వినుకొండ రూరల్ జూన్ 9(నిజం చెపుతాం) దేశంలోనే రెండవదిగా మన రెండు తెలుగు రాష్ట్రాలలో నే మొట్టమొదటిసారిగా సతి సమేతంగా నిర్మాణం జరిగి వైభవంగా పూజలు జరుపుకుంటున్న మహిమాన్విత శ్రీ జేష్ఠ లక్ష్మీ సమేత శ్రీ శనీశ్వర స్వామి దేవస్థానం నందు ఆదివారం మూడో రోజు వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవపేతంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు అర్చకులు జానపాటి పరమేశ్వరరావు మాట్లాడుతూ ఆదివారం చివరి రోజు ఉదయాన్నే గణపతి పూజ, ఉత్సవమూర్తులకు విశేష అభిషేకములు శ్రీ శనిదేవుని మూలవిరాట్ కు విశేష అభిషేకాలు ఒక వెయ్యి ఎనిమిది నామాలతో సహస్రనామార్చన పూజ శ్రీ జేష్ట లక్ష్మి శ్రీ శనీశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం గణపతి హోమం సుదర్శన హోమం నవగ్రహ హోమం శని దేవునికి 190 సార్లు హోమ పూర్ణాహుతి నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినదని తెలిపారు ఈ కార్యక్రమంలో కూరాకుల రాము రేవెళ్ల శ్రీనివాసరావు పేరూరు సాయికుమార్ అట్లూరి ప్రసాద్ అట్లూరి మల్లికార్జున చలమల రఘురాం పేరూరి కాశీనాథ్ పగడాల అశోక రెడ్డి గాజుల వరప్రసాద్ పొట్లూరి శ్రీకాంత్ వెన్న వెంకట లక్ష్మయ్య భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నీట్ లో ప్రతిభ చూపిన విశ్వ సాయి జూనియర్ కళాశాల విద్యార్థులు



### ఆల్ ఇండియా నీట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

వినుకొండ జూన్ 9 ( నిజం చెపుతాం ) విశ్వ సాయి జూనియర్ కళాశాలలో ఆల్ ఇండియా నీట్ లో ర్యాంక్ లు సాధించిన విద్యార్థులను కళాశాల మేనేజ్మెంట్ సన్మానించారు. ఈ వారం విడుదలైన 2024 ఆల్ ఇండియా అండర్ గ్రాడ్యుయేట్ నీట్ రిజల్ట్స్ లో విశ్వసాయి విద్యార్థులు పల్నాడు జిల్లా లోనే టాప్ వన్ ర్యాంక్ సాధించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను దానికి కృషిచేసిన అధ్యాపకులను కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించి కళాశాల తరఫున మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఆల్ ఇండియా స్థాయిలో కళాశాల పూర్వ విద్యార్థులు బాబీ ఆంటోనీ 620/720 ఎస్డి యాస్మిన్ 513/720 ప్రస్తుతం కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థిని కాకుమాను తేజస్విని 507/720 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ మరియు పల్నాడు జిల్లా అత్యుత్తమ ర్యాంకుగా నిలవడం జరిగింది. కళాశాల నుంచి ఐదుగురు విద్యార్థులు పరీక్ష రాయగా ఐదుగురు నీటి పరీక్షలో క్వాలిఫై కావడం జరిగిందని తెలియజేయుటకు కళాశాల యాజమాన్యం సంతోషిస్తుందని తెలిపారు. ఈ ర్యాంకులు సాధించేందుకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ ఈ ర్యాంకు సాధించేందుకు కృషిచేసిన బయాలజీ అధ్యాపకురాలు డి సుహాసిని, ప్రిన్సిపాల్ కెమిస్ట్రీ ఫ్యాకల్టీ శ్రీమతి శ్రీవల్లి పావని, ఫిజిక్స్ అధ్యాపకులు డాక్టర్ కె.రామారావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి విశ్వసాయి జూనియర్ కళాశాల వారి ఆధ్వర్యంలో లాయర్ స్ట్రీట్ నందుగల ముసలారెడ్డి హాస్పిటల్ ఎదురుగా ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడా బిల్డింగ్ పైన మహిళా క్యాంపస్ ప్రారంభించడం జరిగిందని కళాశాల యాజమాన్యం తెలియజేశారు లాయర్ స్ట్రీట్ నందు నిర్వహించే ఆరెంజ్ స్టోర్స్ బిల్డింగ్ పై గల విశ్వసాయి జూనియర్ కళాశాల బాయ్స్ క్యాంపస్ మరియు గర్ల్స్ క్యాంపస్ నందు కూడా నీట్, ఐఐటి జేఈఈ మెయిన్స్ మరియు ఎంసెట్ క్లాసులు జరుపబడునని తెలియజేశారు. బాల బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి కూడా ఈ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగినది అని తెలియజేయుటకు సంతోషిస్తున్నామన్నామని కళాశాల డైరెక్టర్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస శర్మ మరియు ప్రిన్సిపాల్ శ్రీమతి శ్రీవల్లి పావని తెలియజేశారు.

## వస్తు రూపేణా ధర్మం చేయండి కానీ నగదు రూపేణా ధర్మం చేయకండి




పేద బ్రాహ్మణ కుటుంబాలకు సహాయం

వినుకొండ టౌన్ జూన్ 9 (నిజం చెపుతాం) ప్రతి నెలా ఆర్థికము గా వెనుక బడిన బ్రాహ్మణ కుటుంబములను వినుకొండ బ్రాహ్మణ సేవా సమితి ఆదుకొనే దిశలో భాగంగా ఆదివారం జీవి. మాధవరావు ఆఫీస్ నందు నిరుపేద బ్రాహ్మణ కుటుంబ ములకు బియ్యం మరియు నూతనవస్త్ర ములు బహుకరణ చేశారు. ఈనెలలో దాతలు అయిన చింతలచెర్వు రాఘవేంద్ర రావు ,చామర్తి భవాని శంకర్, గొర్తి నాగరాజు ,దారా రామ మూర్తి ,జి. మారుతి మహాలక్ష్మి, మౌనిక , మరియు ఆర్యవైశ్య ప్రముఖులు అన్నా వీర బ్రహ్మం, నాగమల్లేశ్వరి ల సహాయ సహ కారములతో 6 కుటుంబములకు బియ్యం, నూతన వస్త్ర బహుకరణ జరిగినది. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ ఎవరికి అయినా వస్తు రూపేణా ధర్మం చేయండి కానీ నగదు రూపేణా ధర్మం చేయకండి అని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంనకు ధూళిపాళ్ళ నాగేశ్వరావు, భువనగిరి సుబ్రహ్మణ్యం, ఎస్. ఎస్. వై శాస్త్రి, చింతలపూడి భద్రయ్య, భాగవతుల.రవి కుమార్, అచ్యుత సుబ్బారావు,అన్నా ప్రగడ వెంకటేశ్వరరావు,ఎం. వి. శర్మ తదితరులు హాజరయ్యారు.

## ప్రాచీన కళలను అందరూ ప్రోత్సహించాలి.. డిఇఓ మీనాక్షి దేవి



ధర్మవరం జూన్ 9 (నిజం చెపుతాం) మన భారతీయ ప్రాచీన కళలను అందరూ ప్రోత్సహించినప్పుడే మంచి గుర్తింపు సమాజంలో లభిస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారిని మీనాక్షి దేవి, అనంతపురం లలిత కళాపరిషత్ చైర్మన్ పద్మజ, ఆంధ్రప్రదేశ్ సకల కళావృత్తి సంఘం అధ్యక్షులు ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో శ్రీ లలిత నాట్య కళానికేతన్, వేసవి నాట్య శిక్షణ శిబిరం ముగింపు సంబరాలకు వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువు బాబు బాలాజీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవి సెలవుల్లో వేసవి నాట్య శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, శిక్షణ తరగతులు ముగిసిన తర్వాత ప్రదర్శన కార్యక్రమం ఆనవాయితీగా వస్తున్నదని తెలిపారు. ఈ వేసవి నాట్య శిక్షణ శిబిరంలో 45 రోజులు పాటు 60 మంది విద్యార్థులకు కూచిపూడి, భరతనాట్యం, జానపద గేయాలను నేర్పించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే తాను వివిధ రాష్ట్రాలకు, వివిధ జిల్లాలకు మా కళానికేతన్యొక్క ప్రదర్శనలతో పాటు వివిధ అవార్డులు పొందడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ బాబు బాలాజీ వారి శిష్య బృందం యొక్క ప్రదర్శన కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శన ఇవ్వడం మాకెంతో సంతోషాన్ని ఇవ్వడం జరిగిందని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువుతోపాటు ఇటువంటి కళలను నేర్పించుట ఎంతో అవసరమని తెలిపారు. మన సాంప్రదాయమైన ఇటువంటి వాటిని ప్రతి చోటా నిర్వహించినప్పుడే మనకు ఉన్నతమైన స్థానం లభిస్తుందని, ఇప్పటికే ప్రపంచ స్థాయిలో మన భారతీయ కళలు ఎంతగానో గుర్తించబడ్డాయని తెలిపారు. దేశ,విదేశాల్లో కూడా మన నాట్య కళ లను అభ్యసించుతూ ,ప్రదర్శనలు ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. తదుపరి 50 మందికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెమొటోలు, సర్టిఫికెట్లను,మెడల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, కళాకారులు, కమలా బాలాజీ, రామ లాలీత్య, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఇమన సంస్కృతి సాంప్రదాయాలను మరింత విస్తరింప చేయండి.. టీటీడీ ధర్మాచార్యులు నక్కల వెంకటేశులు



ధర్మవరం జూన్ 9 (నిజం చెపుతాం) భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను విస్తరింప చేయాలని టీటీడీ ధర్మాచార్యులు నక్కల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఏపీలో గల దేవాలయాలకు మైక్ సెట్ వితరణ కార్యక్రమాన్ని గత కొన్ని సంవత్సరాలుగా చేపట్టడం జరుగు తున్నది. ఇందులో భాగంగానే నార్పల మండలం గొల్లపల్లి గ్రామంలో సబ్సిడీ రేటు పై మైసూర్ వారు ఆలయ కమిటీ వారికి అందజేశారు. గొల్లపల్లి లో వెలసిన లక్ష్మీనరసింహస్వామి దేవాలయమునకు మైసెట్ వితరణ పట్ల పూజారి కదిరప్ప ప్రత్యేక పూజలను నిర్వహించారు. తదుపరి శ్రీనివాసుని భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరమేష్, లక్ష్మీ నరసింహ భజన సంఘం నారాయణప్ప, నాగప్ప, రెడ్డప్ప, బొజ్జప్ప, రామచంద్ర, శివయ్య, నరసింహులు, ఆదినారాయణ, రెడ్డప్ప, వీరప్ప పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక...1997-98 బ్యాచ్ విద్యార్థులు



ధర్మవరం: జూన్ 9 (నిజం చెపుతాం) స్థానిక పట్టణంలోని సంజయ్ నగర్ లో గల బిఎస్సార్ బాలుర ఉన్నత పాఠశాలలో 1997-98 విద్యార్థుల బ్యాచ్ వారు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ అపూర్వ కలయికలో పూర్వ బాలుర విద్యార్థులు 119, గర్ల్స్ 28 మంది హాజరు కావడం జరిగింది. దాదాపు 27 సంవత్సరాల తర్వాత అందరూ ఒకచోట కలవడం అందరిని ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. ఆనాటి తీపి గుర్తులను, జ్ఞాపకాలను గుర్తు చేసుకొని, తమ సంతోషాన్ని ఒకరినొకరు పంచుకున్నారు. గురువులైన సత్యనారాయణ బాబు, శ్రీనివాసరావు, నాగభూషణ, యజ్ఞన్న, పార్థసారథి, కృష్ణప్రసాద్, డ్రిల్ మాస్టర్ లక్ష్మీనారాయణ లను ఘనంగా సన్మానించారు. తదుపరి గురువులు మాట్లాడుతూ 27 సంవత్సరాల తర్వాత తమను ఈ విధంగా ఆహ్వానించి సత్కరించడం అనేది జీవితంలో మరుపురాని రోజుగా తాము గుర్తించుకుంటామని తెలిపారు. ఆనాటి పూర్వ విద్యార్థులు తమ తమ చదువు స్థాయిని బట్టి ఉద్యోగస్తులుగా, వ్యాపారస్తులుగా తదితర స్థానాల్లో ఉంటూ మంచి మార్గాన పయనిస్తుండడం శుభదాయకమని తెలిపారు. చదువుకున్న పాఠశాలను గుర్తుపెట్టుకొని ఆ సంవత్సరములో ఉన్నటువంటి బాలురు, బాలికలను ఒకే వేదిక మీదకు తెచ్చి, సంబరాలు జరుపుకోవడం జీవితంలో అందరికీ మరపురాని రోజు అని తెలిపారు. తదుపరి పూర్వ విద్యార్థిని విద్యార్థులందరూ కూడా మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలలో, ఉపాధ్యాయుల యొక్క చదువుతో తాము జీవితంలో మంచి స్థానంలో స్థిరపడటం జరిగిందని తెలిపారు. అటువంటి గురువులను, మా తోటి విద్యార్థులను ఒకే వేదిక మీద ఒకే రోజు సంబరాలు జరుపుకోవడం మా జీవితంలో మరుపు రాని రోజు అని వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం గురువులతో సెల్ఫీలతో పాటు ఫోటోలను తీసుకొని, తమ జీవితములో గుర్తుండేలా పెట్టుకుంటామని తెలిపారు. ఉపాధ్యాయుల యొక్క ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సభ వారిని ఎంతగానో సంతోషింపజేసింది. ఈ కార్యక్రమంలో 147 మంది పూర్వ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

## తల్లిదండ్రులు కళలను తప్పక ప్రోత్సహించాలి. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కలవల రామకుమార్, ధర్మవరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కలవల మురళీధర్



ధర్మవరం జూన్ 9 (నిజం చెపుతాం) తల్లిదండ్రులు తమ పిల్లలకు కళలను తప్పక ప్రోత్సహించాలని ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు కలవల రాంకుమార్, ధర్మవరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కలవల మురళీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య కొత్త సత్రంలో గాయత్రి డాన్స్ అకాడమీ వారి 23వ వార్షికోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా డాన్స్ మాస్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వివిధ రకా లపై వేసవికాలంలో శిక్షణ ఇవ్వడం కూడా జరుగుతోందని తెలిపారు. ఇందులో భాగంగానే మెగా డాన్స్ ప్రోగ్రాము నిర్వహించడం జరిగిందని, ఈ ప్రోగ్రాం విజయవంతం అయినందునకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కలవల రాంకుమార్, కలవల మురళీధర్ మాట్లాడుతూ ఇటువంటి వివిధ రకాలైనటువంటి డాన్స్ ప్రోగ్రాంలో మన ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. 65 మంది పిల్లలచే క్లాసికల్, వెస్ట్రన్, ఫోక్, మాస్ సాంగ్స్ నేర్పించి, మంచి ప్రదర్శన ఇవ్వడం అటు తల్లిదండ్రులకు, అటు ఆసక్తిగల వారికి ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. ఈ డాన్స్ షో చూడడానికి కళ్యాణ మండపం కిక్కరిసిపోయిందని తెలిపారు. డాన్స్ మీద ఉన్న మక్కువ కు ఇదే సాక్షాత్కారమని తెలిపారు. తదుపరి డాన్స్ మాస్టర్ కిషోర్ కుమార్ ను సంఘం వారు సత్కరించారు. తదుపరి 65 మంది డాన్స్ చేసిన వారందరికీ కూడా ముఖ్య అతిథుల చేతులమీదుగా మెమొటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, వాటి అనుబంధ సంస్థ కమిటీ వారు, ప్రేక్షకులు, తల్లిదండ్రులు, యువతి, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పేద ప్రజలకు వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం.. రోటరీ క్లబ్ క్యాంపు నిర్వహకులు, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి



ధర్మవరం: జూన్ 9 (నిజం చెపుతాం) పట్టణ గ్రామీణ ప్రాంతాలలో గల ప్రజలకు ఉచిత వైద్య సేవలు చేయడమే మా రోటరీ క్లబ్ లక్ష్యము అని క్యాంపు నిర్వహకులు, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, కార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా, క్యాంపు చైర్మన్ కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరం రోటరీ క్లబ్- ధర్మవరం, శంకరా కంటి ఆసుపత్రి- బెంగళూరు, జిల్లా ఆంధత్వ నివారణ సంస్థ శ్రీ సత్యసాయి జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు మామిళ్ళ వెంకట రమణమ్మ జ్ఞాపకార్థం, మామిళ్ళ రంగనాయకులు వారి కుటుంబ సభ్యులు- శ్రీ చౌడేశ్వరి దేవి సిల్క్స్ ధర్మవరం వారు నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరంలో 170 మంది కంటి రోగులు పాల్గొనగా ఇందులో 117 మంది కంటి ఆపరేషన్ కు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. వీరందరికీ ఉచిత రవాణా తో పాటు ఉచిత ఆపరేషన్లు, ఉచిత కంటి అద్దాలు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా కంటి నిపుణుల సలహాలతో కళ్ళలలో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. ఈ సంవత్సరం దాదాపుగా 1700 మందికి పైగా శిబిరాలను నిర్వహించి కంటి శాస్త్ర చికిత్స నిర్వహించడం జరిగిందని తెలిపారు. సీనియర్ రోటరీ క్లబ్ సభ్యులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ 1994 నుండి ఇప్పటివరకు దాదాపుగా 34 వేల మందికి పైగా ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. దాత మామిళ్ళ రంగనాయకులు మాట్లాడుతూ శిబిరమునకు వచ్చిన వారందరికీ డాక్టర్ల యొక్క సూచనలు సలహాలు తప్పక పాటించాలని తెలిపారు. ఇటువంటి శిబిరాల యొక్క సమాచారాన్ని తమ తమ గ్రామాలలో, పట్టణాలలో అందరికీ తెలియజేసి కంటి వెలుగును ప్రసాదించేలా సహకారం అందించాలని తెలిపారు. ఈ క్యాంపునకు క్యాంపు చైర్మన్ కృష్ణమూర్తి నిర్వహించి, రోగులకు తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కంటిపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి డాక్టర్ సౌరవ్ పాటిల్, డాక్టర్ సర్జన్ జైన్ వారు వివరించారు. అంతేకాకుండా ప్రత్యేకంగా ఈ శిబిరంలో రెటీనా పరీక్షలు కూడా నిర్వహించడం జరిగిందని, దీని ద్వారా కంటి చూపు యొక్క నాణ్యత వెంటనే కనుగొనే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం దాతలను, శంకరా కంటి ఆసుపత్రి డాక్టర్లను, కోఆర్డినేటర్లను ఘనంగా శాలువాతో రోటరీ క్లబ్ వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సోలిగాల్ల వెంకటేశులు, సత్రశాల ప్రసన్నకుమార్, బివి చలం, శివయ్య ,కొండయ్య, శంకర కంటి ఆసుపత్రి- బెంగళూరు కోఆర్డినేటర్ శివ ప్రకాష్, రామిరెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చదువు పేదరికానికి అడ్డం కాకూడదు



అకుంఠిత దీక్షతో చదువు కొనసాగిస్తే మంచి భవిష్యత్తు ఉంటుంది.. శ్రీ పద్మశాలీయ బహూత్తమ సంఘం.

ధర్మవరం జూన్ 9 (నిజం చెపుతాం) చదువు పేదరికానికి అడ్డం కాకూడదని, అకుంఠిత దీక్షతో చదువు కొనసాగిస్తే మంచి భవిష్యత్తు లభ్యమవుతుందని శ్రీ పద్మశాలియ బహూత్తమ సంఘం అధ్యక్షులు జక్కా చిన్న సింగరయ్య, ఉపాధ్యక్షులు జింక రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి జింక చిన్నప్ప పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2023-24 వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరుస్తూ మంచి మార్కులు సాధించిన పద్మశాలీయ కుల బాంధవుల విద్యార్థులకు నగదు ప్రోత్సాహ, అభినందన సభను బ్రాహ్మణ వీధిలోని శ్రీ పద్మశాలీయ కళ్యాణ మండపంలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము పద్మశాలీయ బహూత్తమ సంఘము ద్వారా పదవ ఇంటర్మీడియట్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ, సంఘం తరఫున నగదు బహుమతులను ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు అందరూ కూడా సద్వినియోగం చేసుకొని, మరింత చదువును పెంపొందిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. పదవ ఇంటర్మీడియట్ పరీక్షల్లో బాలురు, బాలికలకు వేరువేరుగా నగదు బహుమతులను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా పదవ తరగతి ప్రథమ లో అనూష, ద్వితీయ లో పూజిత, తృతీయ లో తన్మయి, తదుపరి బాలురలలో ప్రథమ దుర్గా సాయి చరణ్, ద్వితీయ ధరనేశ్వర్, తృతీయ లో సాయి తేజ,అదేవిధంగా 90 శాతము మార్పులు తెచ్చిన త్రిష, శరణ్య, తేజస్విని, యశస్విని కార్తీక, బాలుర లలో జింక కార్తీక్ లకు ఒక్కొక్కరికి 2,116 రూపాయలు చొప్పున ఇవ్వడం జరిగిందన్నారు. బాలురు బాలికలలో ప్రథమ నగదు బహుమతి రూ.4,016, ద్వితీయ నగదు బహుమతి రూ.3,516, తృతీయ బహుమతి రూ.3,116 సంఘం ద్వారా పంపిణీ చేయడం జరిగింది. అంతేకాకుండా దివ్యాంగులైన మునీంద్రకు రూ.10,116 ఇవ్వగా, తదుపరి ఇంటర్మీడియట్ లో కూడా బాలురు, బాలికలకు వేరువేరుగా ఇవ్వడం జరిగిందని, ఇందులో ప్రథమ లో పూజిత, ద్వితీయ లో అర్చనా కేదారాశ్వరి, తృతీయ లో గిరిష్మా, తదుపరి బాలురలలో ప్రథమలో చైతన్య, ద్వితీయ లో చైతన్య కుమార్, తృతీయ లో హరీష్ లకు, 90 శాతం మార్కులలో బాలుర లలో హరీష్ కుమార్, బాలికలలో భవ్య, లావణ్య, లక్ష్మీ, భావన లకు ఒక్కొక్కరికి రూ.4,116 నగదు ప్రోత్సాహక బహుమతిగా ఇవ్వడం జరిగిందన్నారు. ఇంటర్మీడియట్ లో ప్రథమ వచ్చిన వారికి రూ.5,116, ద్వితీయ లో రూ.4,516, తృతీయ లో రూ.4,116 ఇవ్వడం జరిగిందన్నారు. పద్మశాలి కుల బాంధవులందరూ కూడా చదువులో మరింతగా రాణించాలని, చదువుకు తగ్గ ఆర్థిక సహాయాన్ని సంఘం ద్వారా భవిష్యత్తులో కూడా తాము అందించేలా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార దర్శి బుడగల శంకర్, కోశాధికారి పొలాల పుల్లయ్య, సంఘం సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. ఇటువంటి నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం పట్ల విద్యార్థులు తల్లిదండ్రులు కూడా సంఘముకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను, కళలను ఇనుమడింప చేయాలి.. ముఖ్య అతిథులు



ధర్మవరం జూన్ 9 (నిజం చెపుతాం) మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కళలను ఇనుమడీప్ప చేయాలని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని కళాజ్యోతిలో మానస నృత్య కళా కేంద్రం వారి వేసవి నాట్య శిక్షణ ముగింపు కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ ముగింపు శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జబర్దస్త్ ఆర్టిస్ట్- హైదరాబాద్ అల్లరి అర్జున్, ఆంధ్రప్రదేశ్ రంగస్థల సకల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పెద్ది పోగు ఆనంద్, అబ్బా టీవీ అనంతపురం డాక్టర్ హరిప్రసాద్, జబర్దస్త్ కమెడియన్ ఆర్టిస్టు తేజోమూర్తుల మురళీధర్, పులివెందుల హరి, వంశీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానస నృత్య కళాకేంద్రం గురువు మానస మాట్లాడుతూ వేసవి సెలవుల్లో అనగా నెల రోజుల్లో 50 మందికి వివిధ రకాల నాట్యములను నేర్పించడం జరిగిందని, ఈనాట్యకళనుమరింత విస్తరింప చేయడమే నా లక్ష్యము అని తెలిపారు. 50 మంది విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన నాట్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెమొంటోళ్లను అందజేశారు. తదుపరి ముఖ్య అతిథులు మాట్లాడుతూ మానస చిన్నతనం నుండే చదువుతోపాటు నాట్య కళమీద ఆసక్తి చూపెదని, మరింత మందికి నేర్పడానికి తనకున్న పట్టుదల గొప్ప విషయమని తెలిపారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాలలో జిల్లాలలో తన ప్రదర్శన, శిష్య బృందంతో పాటు ఇవ్వడం ధర్మవరం గర్వించదగ్గ విషయమని తెలిపారు. వీరి ప్రదర్శన ప్రేక్షకుల్ని, తల్లిదండ్రులను ముగ్ధుల్ని చేసింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని వేసవి నాట్య శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మిర్యాలగూడ విద్యార్థికి ఐఐటి లో 211 వ ర్యాంక్



మిర్యాలగూడ జూన్9 నిజం చెపుతాం న్యూస్:

మిర్యాలగూడ చెందిన కుంచం శివ జే ఈ ఈ ఫలితాల్లో 211 ,ర్యాంకు సాధించడం గర్వకారణమని నారాయణ కళాశాల రావిర్యాల కోర్ డీన్ కె. వెంకట్ రెడ్డి, మిర్యాలగూడ ఏ జీ ఎం దొంతిరెడ్డీ కరుణాకర్ రెడ్డి లు హర్షం వెలి బుచ్చారు. వారు మిర్యాలగూడ లో విలేకరులతో మాట్లాడుతూ కుంచం శివ అతి పెద కుటుంబం నుంచి వచ్చారన్నారు. తల్లిదండ్రులను ఇద్దర్ని కోల్పోయిన శివ, మేనమామ ప్రోత్సాహంతో చదువుల పట్ల అంకిత భావంతో అధ్యాపకుల కృషితో తాను విజయం సాధించానని శివ తెలిపారు..

నారాయణ యాజమాన్యం సహకారం తో....శివ తండ్రి నాలుగేళ్ళ క్రితం ఒక ప్రమాదం లో మృతి చెందాడు. తల్లి అనారోగ్యం తో మృతి చెందింది. ఇతనికి ఒక చెల్లి ఉంది. చదువులో ఇద్దరు టాపర్స్. వేరే ఆస్తులు ఏవీ లేవు. తల్లిదండ్రులు ఇద్దరూ కూలి పనులకు వెళ్ళేవారు. రెక్కాడితే కానీ డొక్కాడని అతి పేద నాయిబ్రహ్మన కుటుంబం వీరిది విధి వక్రీకరణ లో దేవుడు ఆడిన ఆటలో వీరు అనాథలయ్యారు. వీరి పరిస్థితీ గమనించిన మిర్యాలగూడ ఆదిత్య స్కూల్ కరస్పాండెంట్ అమరేందర్ రెడ్డి గారు. వీరిని హాస్టల్ లో ఉంచి ఉచితంగా చదువు చెప్పాడు. ఇదే విషయం గమనించిన కోర్ డీన్ వెంకటరెడ్డి సర్. శివ కు ఎలాగైనా ఐఐటీ లో సీట్ తెప్పించి వాని జీవితం లో వెలుగులు నింపాలనుకున్నాడు. మిర్యాలగూడ ఆదిత్య స్కూల్ కు వచ్చి అతనితో మాట్లాడి అతనికి నేను సహకారం అందిస్తానని చెప్పి మన రావిర్యాలలో ఉచితంగా చదువుకునేందుకు అవకాశం కల్పించాడు. అందరి ఆశలకు అనుగుణంగా శివ మంచి మార్కులు తెచ్చుకొని చదువుకున్న విద్యాసంస్థలకు, ఆదిత్య అమరేందర్ రెడ్డి గారికి కోర్ డీన్ వెంకట్ రెడ్డి సార్, నారాయణ విద్యాసంస్థలకు మంచి పేరు తీసుకువచ్చిన మిర్యాల గూడ బిడ్డ. ఇలాంటి పేద విద్యార్థులు ఇలా రాణించడం గొప్ప విషయం. శివ మరిన్ని విజయాలు సాధించి గొప్ప స్థానానికి చేరుకోవాలని కోరుకునటున్న. అతని విజయం లో భాగస్వామ్యులు అయిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కొర్ డీన్ కే వెంకట్ రెడ్డి, డీన్ శ్రీనివాస్ ,ఏజీఎం గడ్డం శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి కేశవరెడ్డి ,ప్రిన్సిపాల్ లు జ్యోతిష్ రెడ్డి ,వినయ్ కుమార్, సతీష్., సైదులు

ఏవోస్ సురేష్ ,రాజ వర్ధన్ రెడ్డి ,రఘుపతి ,సంతోష్ కుమార్ .ఇతర టీచింగ్ నాన్ టీచింగ్ ఇతర నారాయణ కాలేజ్ సభ్యుల బృందం పాల్గొన్నారు...

# మానవత్వం చాటిన యువత



రాజమహేంద్రవరం రూరల్: జూన్ 9 (నిజం చెపుతాం న్యూస్ కడియం) మండల కేంద్రమైన కడియం జక్కంపూడి నగర్ కు చెందిన చిన్నారి లాస్య అనారోగ్యం కారణంగా ప్రాణాపాయ స్థితిలో కొట్టు మిట్టాడుతూలి గత కొన్నిరోజులుగా రాజమహేంద్రవరం సాయి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విషయం విధితమే.

కడియం మేకలదిబ్బప్రాంతానికి చెందిన కొందరు యువకులు మానవత్వం తో స్పందించారు.వారందరూ సహాయం చేయడం తో పాటుగా చిన్నారి లాస్య వైద్యానికి గ్రామం లోని వ్యాపారస్తులు నుండి, అలాగే ప్రజలనుండి సహాయం అర్జించారు. దీనికి దాతలు స్పందించి సుమారు 40 వేలు రూపాయలు సహాయం అందించారు. ఆ మొత్తాన్ని లాస్య తల్లితండ్రులకు ఆదివారం యువకులు అందజేశారు.

# అక్షర యోధుడు రామోజీరావు మృతి బాధాకరం.. కాంగ్రెస్ పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ రంగన అశ్వర్థ నారాయణ



ధర్మవరం జులై 9 (నిజం చెపుతాం) అక్షర యోధుడు ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి చాలా బాధాకరమని, వారి ఆశయ సాధనాల కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ రంగన అశ్వత్థ నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన వృత్తిలోనే విశ్రాంతి అంటూ దశాబ్దాలుగా అవిశ్రాంత పయనం సాగించిన మహనీయుడు రామోజీరావు అని తెలిపారు. ఈ సందర్భంగా రామోజీరావు మృతి పట్ల వారు సంతాపం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మీడియా, సినీ, వ్యాపార రంగాల్లో ఆయన సేవలు మరువలేనివని తెలిపారు. అంతేకాకుండా అన్ని రాష్ట్రాలలో తనదైన శైలిలో ఈనాడు టీవీని ప్రసారం చేయడం, సినీ రంగంలో విశేష కృషి చేసి అందరి హృదయాలలో గూడుకట్టుకున్నాడని తెలిపారు. మార్గదర్శి చిట్ ఫండ్ ను స్థాపించి వందలాదిమందికి ఉద్యోగ అవకాశాలను కల్పించిన మహా వ్యక్తి అని తెలిపారు. నీతి నిజాయితీతో ఉంటూ తన కలమనే ఆయుధంగా మలచి రాష్ట్ర ప్రజలకు ఎన్నో సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా రామోజీరావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని, మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి, నిబద్ధత, నవ్యత, అసమాన పనితీరు వంటి అంశాల్లో సరికొత్త ప్రమాణాలను నెలకొల్పడం జరిగిందని తెలిపారు. శని పరిశ్రమలకు, మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాకు వీరి మృతి తీరని లోటు అని తెలిపారు. తెలుగుతోపాటు ఇతర భాష చానల్లోనూ ప్రారంభించడం ద్వారా" ఏక్ భారత్- శ్రేష్ఠ భారత్" స్ఫూర్తి పట్ల తన నిబద్ధతను చాటుకున్నారని తెలిపారు. ఆయన తపన, అకుంఠిత దీక్ష, పట్టుదల లాంటివి, విద్య, వ్యాపార సామాజిక అంశాల పైన ప్రభావం చూపడం జరిగిందని తెలిపారు. రామోజీరావు కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని వారు కోరారు.

# జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షలో సత్తా చాటిన మోడరన్ విద్యార్థి



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)జూన్ 9.. నిజం చెపుతాం న్యూస్..

ఆదివారం విడుదల చేసిన ప్రతిష్టాత్మక ఆల్ ఇండియా లెవెల్ జెఈఈ అడ్వాన్స్డ్ పరీక్ష ఫలితాల్లో మోడరన్ జూనియర్ కళాశాల విద్యార్థి కమ్మ సుహార్షిత్ ఆల్ ఇండియా లెవెల్ లో 1982 ర్యాంక్ సాధించి సత్తా చాటాడు. పట్టణ చరిత్రలో ఇంతవరకు ఏ విద్యార్థి సాధించని అరుదైన ఘనతను సుహార్షిత్ సొంతం చేసుకోవడం విశేషం. ఈ సందర్భంగా మోడరన్ అధినేత లయిన్ జి. వి. రావు మాట్లాడుతూ.. అత్యుత్తమమైన ప్రతిభతో ఆల్ ఇండియా లెవెల్ పరీక్షలో మోడరన్ ఘనత చాటిన సుహార్షిత్ భవిష్యత్ లో మరిన్ని అద్భుతమైన విజయాలు సాధించాలని పేర్కొంటూ రామచంద్రపురం పట్టణ విద్యా వ్యవస్థకు ఈ విజయం గర్వకారణం అన్నారు. మోడరన్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్

సి.హెచ్. రాజేష్ మాట్లాడుతూ..రామచంద్రపురం పరిసర ప్రాంతాల్లోనే ఇటువంటి ఘనత సాధించిన ఏకైక కళాశాల మోడరన్ జూనియర్ కాలేజ్ అని స్పష్టం చేసారు. విజ్ఞులైన తల్లిదండ్రులు ఈ విషయం గమనించాలని కోరారు.ఇంటర్ నందు కూడా 987 మార్కులు పొంది అత్యుత్తమ మార్కులు సాధించిన సుహార్షిత్ ను గతములో ఆర్డీఓ సుధాసాగర్ కూడా అభినందించారు. విజేత సుహార్షిత్ ను అధినేత జి.వి.రావు, ఇంటర్ ప్రిన్సిపాల్ సి. హెచ్.రాజేష్, డిగ్రీ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, ఇంటర్ వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్. ప్రకాష్,అకాడమిక్ అడ్వైజర్ సి.హెచ్.శ్రీనివాస్, జేఈఈ స్టాఫ్, ఇంటర్ సిబ్బందితో పాటు మోడరన్ విద్యాసంస్థల అన్ని విభాగాల సిబ్బంది అభినందించారు.

# మోడీ ప్రమాణస్వీకారం వినుకొండలో టపాసులతో బిజెపి సంబరాలు



వినుకొండ జూన్ 9 (నిజం చెపుతాం) వినుకొండ శివయ్య స్తూపం నందు భారతీయ జనతా పార్టీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మేడం రమేష్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకార మహోత్సవ సందర్భంగా బాణసంచా టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ ఎర్రగొండపాలెం ఇంచార్జి ఎనుముల నాగేశ్వరరావు వినుకొండ కన్వీనర్ యార్లగడ్డ లెనిన్ బాబు బిజెపి కార్యకర్తలు అనిల్ అప్పలరాజు దేవతి చిన్న నరసింహారావు నారిశెట్టి మహేష్ వినుకొండ జనసేన నాయకులు నిశంకర శ్రీనివాసరావు వేదాల వెంకటేష్ టిడిపి నాయకులు పట్టణ టిడిపి అధ్యక్షులు పఠాన్ ఆయబ్ ఖాన్ సుభాష్ చంద్రబోస్ షేక్ బాల 30వ వార్డు అధ్యక్షులు బత్తుల శ్రీనివాసరావు 29వ వార్డు ప్రసాద్ మేడం అశోక్ తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్లో బిల్లులు వెంటనే మంజూరు చేయాలి

**- మీద మధ్యాహ్న భోజన కార్మికులు డిమాండ్.**

**- రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపునూరు చక్రపాణి దుబాస్ రాములు**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం జూన్ 8 (నిజం చెపుతాం న్యూస్)తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కామారెడ్డి జిల్లా కమిటీ సమావేశము బాన్సువాడలో జరిగినది ఏఐటీయూసీ ఆఫీసులో జరిగినది ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వము పెండింగ్లో బుల్లులు బిల్లులు సుమారు 8 కోట్ల రూపాయలు బకాయి ఉన్నవి గత ప్రభుత్వాలు మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా మధ్యాహ్న భోజన కార్మికులను మానసికంగా ఆర్థికంగా ఇబ్బంది పెడతా ఉన్నారు ఇది సరి అయింది కాదు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము ఎనిమిది కోట్ల పెండింగ్లో ఉన్న బిల్లుని మంజూరు చేయాలని అదేవిధంగా ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని 10,000 కార్మికుడికి ఇవ్వాలని మౌలిక సదుపాయాల కింద ప్రతి పాఠశాలలను అన్ని సమకూర్చాలని నిత్యవసర వస్తువులు గ్యాస్ తో సహా యుక్తంగా సరఫరా చేయాలని చెప్పి ఈ సందర్భంగా తీర్మానించినది ఈ సమస్యను పరిష్కరించకుంటే ఈ నెల 11వ తేదీ నాడు ఆర్డిఓ ఆఫీస్ ల ముందు ధర్నా నిర్వహించాలని చెప్పిని కామారెడ్డి ఎల్లారెడ్డి అండ్ బాన్సువాడలో ధర్నా నిర్వహిస్తా ఉన్నాము ఒకవేళ సమస్యను పరిష్కరించకుంటే అదేరోజు సమ్మె నోటీస్ ఇచ్చి మొత్తం మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపివేస్తామని చెప్పి ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో బాన్సువాడ ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట పిట్లం నిజాంసాగర్ కోడప్పుగల్ బీర్కూరు, నర్సుల్లాబాదు మధ్యాహ్న భోజన బాధ్యులు పాల్గొన్నారు మరియు మల్లవ్వ అధ్యక్షత వహించినది ఈ సమావేశంలో దుబాస్ రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అధ్యక్షులు తోపునూరు చక్రపాణి మాట్లాడుతూ సమావేశాన్ని జిల్లా కమిటీ తీర్మానించిన విధంగా అందరం కలిసి కృషి చేసి విజయవంతం చేస్తామని తెలియజేయడం జరిగినది.

# తాజా హోటల్ ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 10, ( నిజం న్యూస్) ఆదివారం ఉదయం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బోడుప్పల్ చిలుకానగర్ ప్రధాన రోడ్డు బోమ్మక్ గంగయ్య గార్డెన్ ఎదురుగా నూతనంగా తాజా హోటల్ ప్రారంభోత్సవంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటల్ అభివృద్ధి పథంలో రాణించాలన్నారు. హోటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

# నిరాశలో ఈటల, డీకే అరుణ!



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 10,( నిజం న్యూస్) కేంద్ర కేబినెట్లోకి కిషన్రెడ్డి, బండి సంజయు చోటు దక్కిందని సమాచారం. అయితే డీకే అరుణ, ఈటల రాజేందర్కు కూడా కేంద్రమంత్రి పదవులపై ఆశ పడినప్పటికీ నిరాశే మిగిలింది. ప్రస్తుత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడైన కిషన్రెడ్డిని కేబినెట్లోకి .తీసుకోవడంతో ఈటల లేదా డీకే అరుణలో ఒకరికి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వాలని అధిష్టానం భావిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# డా. పైడి ఎల్లారెడ్డిని సన్మానించిన మాజీ ఎంపీపీ రాజుదాస్



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం జూన్ 9 (నిజం చెపుతాం న్యూస్) నేడు ఎల్లారెడ్డి లో స్థానిక పార్లమెంట్ ఎన్నికల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చినందున ప్రముఖ శాస్త్రవేత్త మరియు వాటర్ ప్లాంట్ ల దాత డాక్టర్ పైడి ఎల్లారెడ్డి కి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది వారికి సన్మానించిన మాజీ ఎంపీపీ రాజుదాస్ గాంధారి సొసైటీ డైరెక్టర్ రాథోడ్ నెహ్రూ నరేష్ మంజ నరేందర్ సుభాష్ మరియు తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వెల్గటూర్ జూన్ 09(నిజం చేపుతాం )వెల్గటూర్ మండలంలోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ లో చదువుకున్న 2003-2004 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వెల్గటూర్ మండలం కిషనరావుపేట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి టెంపుల్ దగ్గర ఘనంగా నిర్వహించారు. దాదాపు 20 సంవత్సరాల తరువాత మిత్రులందరు కలిసి వారు చదువుకున్న రోజులను తలుచుకుంటు రోజంతా ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ, అనాటి ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. వారు ఉన్న స్థాయిలను ఒకరికి ఒకరు చెప్పుకుంటూ, నాటి అల్లరి చేష్టాలను గుర్తు చేసుకున్నారు

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ

**- విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి,**






ఆదివారం మల్లాపూర్ ఎలిఫేంట్ సర్కిల్ ,కాప్రా సర్కిల్ లో అరుంధతి సంక్షేమ సంగం అద్వర్యం లో ఎర్పాటు చేసిన విగ్రహ అవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొని విగ్రహాల ఆవిష్కరణ చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారతదేశం, ప్రజలు, భవిష్యత్తు తరాలకోసం రాజ్యాంగ నిర్మాతగా సామాజిక న్యాయం కోసం పోరాడిన యోధుడిగా అంబేద్కర్ చేసిన కృషి, త్యాగం అజరామరం.వారి విగ్రహం ఏర్పాటు చేసుకోవడమంటే వారి అత్యున్నత ఆశయాలు భవిష్యత్ తరాలకు తెలియపర్చడమే.భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు,సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న.. పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు అని తెలిపారు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్ , బి ఆర్ ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్,మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, శ్రీనివాస్ రెడ్డి గొల్లురి అంజయ్య, ఎం ఆర్ పి ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాజా హోటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 10,( నిజం న్యూస్)తాజా హోటల్ నిర్వాహకులు రాకేష్ యాదవ్ ,ఈశ్వర్ ఆహ్వానం మేరకు బోడుప్పల్ బొమ్మకు గంగయ్య గార్డెన్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన నూతన బ్రాంచ్ ను ప్రారంభించిన మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి జంగయ్య యాదవ్ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి.. రుచికరమైన ఆహారం అందిస్తూ, ఉప్పల్ ప్రజల మనసు చూరగొని, వారి వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోని యెడల ఆత్మహత్యే మాకు శరణ్యం

**- వీధి కుక్కల దాడిలో 9 మేకలు బలి**

**- వీధి కుక్కలను ప్రభుత్వ అధికారులు వాటిని అరికట్టడంలో శ్రద్ధ వహించాలి**

**- ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి బాధిత కుటుంబం వినతి**

**- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డి.రవి ప్రసాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు**





వనపర్తి బ్యూరో జూన్ 09 నిజం చెపుతాం వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ కు చెందిన గంధం బర్ల బుచ్చమ్మ %ు/శీ ాఞవ% గంధం బర్ల జాను వృత్తి గేదె పాలు మరియు మేకల పెంపకం తో ఎన్నో సంవత్సరాలుగా వాటిని నమ్ముకొని జీవనం గడుపుతున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం తెల్లవారుజామున సుమారు మూడు గంటల సమయంలో బర్ల బుచ్చమ్మ బర్లు,మేకల షెడ్డులోకి వీధి కుక్కలు ప్రవేశించి విచక్షణ రహితంగా 9 మేకలపై దాడి చేసి చంపి వేయడం జరిగింది.ఈ క్రమంలో రోజువారీ దినచర్య లో భాగంగా పాలు పితకడానికి వచ్చిన కుటుంబ సభ్యులు అది చూసి బోరున విలపించారు.ఇప్పుడు మా కుటుంబానికి ఎలాంటి ఆధారము కానీ ఉపాధి గాని లేదు ప్రభుత్వమే మమ్ములను అన్ని విధాలుగా ఆదుకొని సహకరించాలని లేనియెడల ఆత్మహత్యే మాకు శరణ్యమని బాదిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. వీధి కుక్కల నుండి చిన్నారులకు మరియు గొర్ల పెంపకం దారులకు ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయి, ప్రభుత్వ అధికారులు వాటిని అరికట్టడంలో శ్రద్ధ వహించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాకనాటి కృష్ణ,మున్సిపల్ వైస్ చైర్మన్,డి.రవి ప్రసాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు గంధం గా లక్ష్మయ్య రిపోర్టర్ గంధం దినేష్, డి శేఖర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# జర్నలిజం చరిత్రలో ఒక మహా అధ్యాయనం ముగిసింది



**- కన్నీటినుండే కసి పుట్టాలి. అవమాణాల నుండే అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి**

**- ఎవరైతే ఎగతాళి చేస్తారో వారే మనకోసం ఎదురుచూసేలా ఉన్నత శిఖరాలకి ఎదగాలి**

వనపర్తి స్టాపర్ పెద్దిగారి రంజిత్ కుమార్ జూన్ 09 నిజం చెపుతాం అక్షర యోధుడు మీడియా దిగ్గజం పద్మవిభూషణ్ రామోజీరావు మృతి చాలా బాధాకరం ఆయన మృతికి నివాళులర్పించిన పెబ్బేర్ ప్రెస్ క్లబ్ పాలకవర్గం ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి.బాలవర్ధన్ మాట్లాడుతూ కన్నీటినుండే కసి పుట్టాలి.అవమాణాల నుండే అనుకున్న లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల రావాలి.ఎవరైతే ఎగతాళి చేస్తారో వారే మనకోసం ఎదురుచూసేలా ఉన్నత శిఖరాలకి ఎదగాలి.అన్న మహా అక్షర యోధుడు ఒక మూర్ఖుడితో వాదించకండి... వాదిస్తే చూసేవారికి అక్కడ ఇద్దరు మూర్ఖులే ఉన్నారని అనుకుంటారు.ఒకరి నీడలో ఎదగాలి అనుకోకు కష్టమైన సరే సొంతంగా ఎదగడం అలవాటు చేసుకో.ఒక్కటి గుర్తుపెట్టుకో నీడలో మొక్కలే ఎదగవు మనుషులం మనం ఎదుగగలమా ఆలోచన చేయండి.అని చెప్పిన గొప్ప చరిత్రకారుడు రామోజీరావు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లోని స్వరూప్ నగర్ కాలనీల్లో రజితపరమేశ్వర్ రెడ్డి విస్తృత పర్యటన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 10,( నిజం న్యూస్)ఉప్పల్ డివిజన్ లోని పలు కాలనీల్లో పరమేశ్వర్ రెడ్డి ,కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి , ఆదివారం విస్తృతంగా పర్యటించారు. డ్రైనేజీ ,సీసీ రోడ్డు మంచినీటి సమస్యల గురుంచి కాలనీ వాసులు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కి వివరించారు. సకాలంలో మంచినీటి మరియు డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి .కార్యక్రమంలో ఆనందప్రభు, కృష్ణమాచారి,పిసాటి అంజి రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,జ్ఞానేశ్వర్ నాగేందర్ హనుమంత్,సల్ల ప్రభాకర్ రెడ్డి ,సుంకు శేఖర్ రెడ్డి , లక్ష్మణ్ .అంజయ్య గౌడ్ శ్రీనివాస్ రెడ్డి . మల్లారెడ్డి , అంకిరెడ్డి. విపల్లవ్ రెడ్డి ,యది రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్వగృహం రాజగృహను సందర్శించిన జగిత్యాల జిల్లా ఎస్సీ వెల్ఫేర్ నాయకులు





జగిత్యాల, జూన్,09( నిజం )ముంబై దాదర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వగృహం రాజగృహని జగిత్యాల జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఆదివారం సందర్శించారు ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కాయితి శంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ తన ఇల్లును లైబ్రరీగా మార్చిన ప్రపంచంలో ఏకైక వ్యక్తి అని అన్నారు భవిష్యత్ తరాలకు రాజ్యాంగాన్ని అందించి చదివే మనిషిని మార్చేది అని నమ్మి నిరంతరం విద్యను అభ్యసించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొరియాడారు, అనంతరం అంబేద్కర్ చైత్యభూమి సమాధిని సందర్శించి నివాళులర్పించారు డిసెంబర్ 6 ఏప్రిల్ 14న ముంబైలోని అంబేద్కర్ నివాసమైన రాజ గృహను చైత్యస్థల్ సమాధిని మేధావులు,యువకులంతా సందర్శించాలని పిలుపునిచ్చారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన నివాసాన్ని పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కాయితి శ్రీనివాస్ మెట్టుదాసు ఎనుగంటి రాజేశం ముంబైకర్లు మూల నివాసి మాల భీం రత్నం, తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవ రెడ్డి



సంగా రెడ్డి. నారాయణ ఖేడ్ ప్రతి నిది జూన్ 09(నిజం చెపుతాం )పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన శాసన సభ్యులు లి డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అనంతరం ఇంపాక్ట్ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మరియు వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు పురస్కారాలు అందించారు శాసన సభ్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రావడం చాలా ఆనందంగా ఉందని నా కళాశాల రోజులు నా మిత్రులు గుర్తుకు వచ్చారని అన్నారు ప్రభుత్వ కళాశాలలో మరియు పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందించారు నా యొక్క లక్ష్యం కూడా ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాల లో ఉత్తమ ఫలితాలు వచ్చేలా చేయాలని దానికి అవసరమైన ప్రతిదీ చేయడానికి సిద్ధంగా ఉన్నన్ని అన్నారు కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు కళాశాల ఉపాధ్యాయులు , డి ఏస్ పి వెంకట్ రెడ్డి ,ఇంపాక్ట్ సంస్థ సిబ్బంది , మున్సిపల్ వైస్ చైర్మన్ ధరమ్ శంకర్ సెట్ , రమేష్ చౌహన్ , శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# జూలై 7న మాదిగల కవాతును విజయవంతం చెయ్యాలి

**- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కర్రెప్ప.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 09 (నిజం చెపుతాం)ఎమ్మార్పీఎస్ వియవస్తాపక దినోత్సవం సందర్భంగా జూలై7 న వేలాది మందితో వరంగల్ లో భారీ మార్చ్ నిర్వహిస్తున్నట్లు నారాయణపేట జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కరెప్ప అలియాస్ కళ్యాణ్ తెలిపారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళ భవనంలో ఆదివారం ఎమ్మార్పీఎస్,ఎం ఈ ఎస్ ,ఎం ఎస్ పి ఉపకులాల అనుబంధ సంఘాల జిల్లా సమావేశం నిర్వహించారు.

## ప్రజా ప్రభుత్వంలో పైరవీలకు తావులేదు

**- అర్హులైన వారికే పెన్షన్**
**- అక్రమ పద్ధతిలో పొందిన వాటిని రద్దు చేస్తాం**
**- తిరుమలాయపాలెం మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**






( నిజం చెబుతాం ) జూన్ 9 తిరుమలాయపాలెం,,ప్రజా ప్రభుత్వంలో ఎలాంటి పైరవీలకు తావులేదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అక్రమ పద్ధతిలో పెన్షన్ పొందిన వాటిని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన వారికే పెన్షన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తిరుమలాయపాలెం మండల పర్యటనలో భాగంగా తిరుమలయపాలెం, రమణ తండా, బీసరాజుపల్లి, వెదుళ్ళచెర్వు, పిండిప్రోలు, తెట్టలపాడు, కేశవాపురం, తిప్పారెడ్డి గూడెం, అజ్మీరా తండా, జల్లెపల్లి, జోగులపాడు, హైదర్ సాయిపేట, పడమటి తండా, పాతర్లపాడు, గోల్ తండా, చంద్రు తండా, ఇస్లావత్ తండా, మహ్మదాపురం, కుక్కల తండా, మేకల తండా, దమ్మాయిగూడెం తదితర గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజల కష్టఫలితంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇళ్ళ స్థలం,ఇళ్ళు ఇచ్చే బాధ్యత తనదన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అనర్హులు పైరవీలు చేసి పెన్షన్ తీసుకుంటే విచారణ చేపట్టి వాటన్నింటినీ ఆపేస్తామని తెలిపారు. అర్హులైన పేదలకు పెన్షన్ ఇవ్వాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.రెవెన్యూ అధికారులు గ్రామాల్లో సభలు పెట్టి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పరిష్కారం కానీ భూమి సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు.ఇళ్ళ పై నుంచి వెళ్లిన హై టెన్షన్ విద్యుత్ లైన్లను కూడా రెండు నెలల్లో మార్పిస్తామని చెప్పారు. వర్షాకాలం సాగుకు చివరి భూముల వరకు నీళ్లు వచ్చే విధంగా అధికారులు చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మంత్రితో పాటు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పిండిప్రోలులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లైబ్రరీ మంజూరు చేస్తా

**- రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**






(నిజం చెపుతాం ) జూన్ 9 తిరుమలాయపాలెం,,పిండి ప్రోలు గ్రామంలో జూనియర్ కళాశాల ఉన్నందున డిగ్రీ కళాశాల లేకపోవడంతో తిరుమలాయపాలెం మండలం కాకరవాయి జూపేడ సోలిపురం పైనంపల్లి సుబ్లేడు సుదూర ప్రాంతాల నుండి డిగ్రీ కాలేజీ అందుబాటులో లేనందున ఖమ్మం వెళుతున్నారని పిండిప్రోలు లో ఒక ప్రభుత్వ కళా జూనియర్ కళాశాల ప్రైవేట్ కళాశాల ఉన్నందున డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని స్థానికుడు ఖమ్మం కార్పొరేటర్ దొడ్డ నగేష్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి అదే సభలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి పిండిప్రోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం కృషి చేస్తానని దీనికోసం సర్వే చేయించి తప్పకుండా కళాశాల మంజూరు చేస్తానని మంత్రి గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు అదే విధంగా లైబ్రరీ ఏర్పాటు త్వరలోనే నెరవేరుతుందని ఆయన ప్రజల అర్షద్వానాల మధ్య తెలిపారు .గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం సైడ్ కాలువల నిర్మాణం ఇందిరమ్మ ఇండ్లు తప్పకుండా అర్హులైన పేదలకు మంజూరు చేస్తానని తెలిపారు గ్రామాల్లో లింకు రోడ్ల నిర్మాణం వచ్చే సంవత్సరం పూర్తి చేస్తానని చెప్పారు .ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేటర్ నాగేష్ తిరుమలాయపాలెం సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు కాంగ్రెస్ మండల యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్ దొడ్డ గురవయ్య రావూరి యాకుబ్ రావు మెట్టు రవి గోపోజి రఘు కే విజయరావు షేక్ జానీ షేక్ సలీం జైల లాలు నజీర్ తదితరులు పాల్గొన్నారు

# పరుగులు తీయనున్న పాలన పెద్ద ఎత్తున అధికారుల బదిలీలు

**- సంక్షేమం -అభివృద్ధి జోడెడ్లుగా సాగాలని సర్కారు నిర్ణయం**

మధిర. జూన్ 9. (నిజం చెపుతాం )కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెను వెంటనే ఆరుగారంటీల అమలుపై దృష్టి పెట్టింది. ప్రమాణ స్వీకారం చేసిన గంటల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని పది లక్షల రూపాయలకు పెంచుతూ అక్కడికక్కడే నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించుకునే వారికి జీరో బిల్లు మంజూరును అమల్లోకి తెచ్చారు. హామీ ఇవ్వక పోయినప్పటికీ డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాల బకాయిలను మంజూరు చేశారు. 30 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు అందజేశారు. ఈ క్రమంలోనే లోక్ సభ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఒకసారి గా పాలనకు బ్రేక్ పడింది. పాలనలో కొంత స్తబ్దత ఏర్పడింది. కోడ్ ముగిసిన వెంటనే ఈ నెల 9 నుంచి పాలనను పరుగులు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రణాళికలు రూపొందించారు. వరుస సమీక్షలు, క్షేత్రస్థాయి పర్యటనలకు రంగం సిద్ధం చేశారు. ఈ నెలాఖరులోగా రాష్ట్రంలో పెద్ద ఎత్తున అధికారులు, ఉద్యోగుల బదిలీలు చేపట్టాలని నిర్ణయించారు. మూడేళ్లకు పైగా ఒకే చోట పాతుకుపోయిన అధికారులందరినీ కదిలించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈనెల 9న ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలకు కార్యాచరణ ప్రారంభమైంది, ఈనెల చివరకు ఈ ప్రక్రియ ముగియనుంది. సంక్షేమం- అభివృద్ధి జోడేడ్ల తరహాలో రాష్ట్రంలో పాలన ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు నిర్ణయించినట్లు తెలిసింది.



**మధిరలో ప్రారంభమైన డిప్యూటీ సీఎం వరుస సమీక్షలు ...**

గత ప్రభుత్వాల మాదిరిగా మాటలకే పరిమితం కాకుండా హామీ ఇచ్చిన అన్ని అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఆదివారం మధిరలో మున్సిపల్, రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సమీక్ష సమావేశం ప్రారంభించారు.

**12 ,13న ఖమ్మంలో డిప్యూటీ సీఎం అధ్యక్షతన మంత్రుల సమీక్షలు, క్షేత్ర పర్యటనలు ....**

నీళ్లు, నియామకాల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన గత పాలకులు ఖమ్మం జిల్లాలో ఇందిరా, రాజు సాగర్ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఒక్క అడుగు ముందుకు పడలేదు. ఈ నేపథ్యంలో ఈనెల 12న సీతారామ సాగునీటి ప్రాజెక్టు, వైరా రిజర్వాయర్ కు సాగర్ కాల్వ అనుసంధానం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని జూన్ -3 ద్వారా మధిర, సత్తుపల్లి నియోజకవర్గాలకు సాగునీటి సరఫరా అంశాలను సమీక్షించనున్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా వైరా రిజర్వాయర్ కు సాగునీటిని మళ్లించేందుకు డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కమల్లు ఎన్నికల కోడ్ కు ముందే 75 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పనుల పైన సమీక్ష నిర్వహించనున్నారు. ఖమ్మంలో సమీక్ష చేపట్టిన మరుసటిరోజే ఈనెల 13న సాగునీటి ప్రాజెక్టుల పనులు, వాటి ప్రగతిని తెలుసుకునేందుకు డిప్యూటీ సీఎం ఆధ్వర్యంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు సంయుక్తంగా క్షేత్ర పర్యటన చేపట్టనున్నట్టు తెలిసింది. సీతారామ ప్రాజెక్టు పరిధిలో దుమ్ముగూడెం నుంచి జూలూరుపాడు వరకు జరుగుతున్న పనులు, ఏనుకూరు నుంచి వైరా రిజర్వాయర్ కు నాగార్జునసాగర్ ఎడమ కాలువను లింక్ చేయడం, కల్లూరు మీదుగా మధిర, సత్తుపల్లి నియోజకవర్గం నాగార్జునసాగర్ ప్రాజెక్టు జూన్- 3 ద్వారా కృష్ణా జలాలను అందించడం వంటి పనులను క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులతో సమీక్షించనున్నట్లు తెలిసింది.

## గన్నవరం జనసేన పార్టీ ఎమ్మెల్యే సత్యనారాయణకు ఘన సన్మానం




మహేశ్వరం, జూన్ 9 నిజం, న్యూస్ ప్రతినిధి: గన్నవరం జనసేన పార్టీ ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన సత్యనారాయణను ఆదివారం నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ, ఏపీ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్ టి. పద్మారావు ఆధ్వర్యంలో ఆయనను తెలంగాణ రాష్ట్ర ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కడారం వినయ్ కుమార్ తో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చీఫ్ కో-ఆర్డినేటర్ టి. పద్మారావు మాట్లాడుతూ.. గన్నవరం ప్రజలకు జవాబు దారిగా ఉంటూ మంచి పేరు ప్రఖ్యాతలను సంపాదించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఎన్నో కష్టాలను ఓర్చుకొని ఒక ఎమ్మెల్యేగా గెలుపొందడం సంతోషించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. పేదల కష్టసుఖాలలో నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమైన నాయకుడని ఆయన కొనియాడారు. ప్రజల ఆశీర్వాదంతో మరెన్నో ఉన్నత పదవులను అందుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ప్రమోద్ కుమార్, దాసరి ప్రభు, అప్పలరాజు, వినయ్ కుమార్, రాజు, ముజీబ్, మోహనకృష్ణ, జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మాడ్గుల జూన్ 09 (నిజం చెపు తాం): మాడ్గుల మండలంలోని నాగిళ్ళ గ్రామవాసి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఇటీవల మృతి చెందిన పాలకూర్ల శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయంగా అదే గ్రామానికి చెందిన పాలకూర్ల రాజు గౌడ్ 3000/ రూపాయల ఆర్థిక సహాయం బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ళ ఎంపీటీసీ నారమ్మ బాలరాజ్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు శంకర్ గౌడ్,వార్డు సభ్యులు వెంకటయ్య గౌడ్,గౌడ సంఘం నాయకులు వెంకటయ్య గౌడ, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాడ్గుల జడ్పిటిసి జన్మదిన వేడుకలు

మాడ్గుల జూన్ 09 ( నిజం చెపుతాం): మాడ్గుల జడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలను ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జెడ్పిటిసి గౌరవరం సంధ్యప్రభాకర్ రెడ్డి దంపతులకు పలువురు శాలువాలు కప్పి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోల్కుల పల్లి ఎంపీటీసీ బట్టు కిషన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు సూదిని కొండల్ రెడ్డి,సూదిని శ్రీనివాస్ రెడ్డి,గొర్రె ఓం ప్రకాష్ రెడ్డి,కొండల్ రెడ్డి తదితరులు జిపిఅర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పారెడ్డి పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు తోట సంజీవ యాదవ్,ఎల్ఐసి వెంకటయ్య గౌడ్ (ఉడతల), కాస సత్యనారాయణ,బన్నె వెంకటయ్య, కాసోజు విష్ణువర్దనా చారి,గౌరవరం యశ్వంత్ రెడ్డి,వద్దే నరసింహ, పల్లేటి యాదయ్య,పులి కంటి శ్రీను,కాస శ్రీను,కాస వెంకటయ్యలు,టీయు డబ్ల్యూజే (143) సభ్యుడు వనం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.




## సంబరాలు జరుపుకున్న భాజపా నాయకులు

గండిపేట్, జూన్ 9( నిజం చెపుతాం): వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రజా ఆశీర్వాదంతో మూడవసారి భారత ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారోత్సవంతో బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం సాయంత్రం నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవం జరిగిన సందర్భంగా గుడిమల్కాపూర్, లంగర్ హౌస్ లో బిజెపి నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం నగర కార్యదర్శి దేవర వంశీ మాట్లాడుతూ ఎన్నికల్లో నరేంద్ర మోడీ మూడవసారి హైట్రిక్ సాధించారని తెలిపారు. రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో పాటు బండి సంజయ్ కి కేంద్ర క్యాబినెట్లో చోటు లభించడంతో వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా లంగర్ హౌస్ లోని బిజెపి డివిజన్ అధ్యక్షుడు నాగేంద్ర ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. బిజెపి గోల్కొండ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎస్సీ మోర్చా కార్వాన్ ఇన్చార్జి మజ్జి. పూర్ణచంద్రరావు, కార్వాన్ నియోజకవర్గం కన్వీనర్ ఆకుల గోవర్ధన్ రావు లు మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి మూడోసారి హైట్రిక్ సాధించారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారోత్సవం సంబరాల్లో టపాసులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు.



## తాటి చెట్టు పై నుండి క్రింద పడి గీత కార్మికుడు మృతి

మాడ్గుల జూన్ 09 నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని కుల్కులపల్లి గ్రామానికి చెందిన ఉడతల వెంకటయ్య వయసు (48) సంవత్సరాలు ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి కింద పడి ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. అతనికి భార్య,ఇద్దరు కుమారులు,ఒక కూతురు ఉన్నట్టు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, కొల్కులపల్లి ఎంపీటీసీ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని మృతికి గల కారణాలను తెలుసుకొని సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి విషయం తెలియజేశాడు.మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు.



## షాపు గుమస్థాల హక్కులను మోడీ సర్కారు కాలరాసింది

**- మల్లూరు చంద్రశేఖర్(గుమాస్తాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి**

పెనుబల్లి,జూన్,9, (నిజం చెపుతాం )పోరాడి సాధించుకున్న షాపు గుమస్తాల హక్కులను బీజేపీ మోడీ సర్కారు కాలరాసిందని సీఐటీయూ అనుబంధ షాప్ గుమాస్తాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ తెలిపారు.ఆదివారం మండల పరిధిలోని వి.ఎమ్.బంజర లో గల చలమాల సూర్యనారాయణ భవనంలో చీపి మారేశ్వరరావు అధ్యక్షతన జరిగిన షాప్ గుమస్తాల సమావేశంలో పాల్గొన్న మల్లూరు మాట్లాడుతూ లేబర్ కోడ్ లు తెచ్చికార్మికులను పనిలో నుండి తొలగించిన సమయంలో కార్మికాధికారుల ద్వారా యాజమాన్యాలతో బేరసారాలు జరిపేహక్కునుతొలగించారని,గుమాస్తాలకు ప్రసవ,వివాహ,మరణ సమయంలో ఇచ్చే సహాయాల సొమ్ము పెంచాలని,దుకాణాల లైసెన్స్ రెన్యువల్ సమయంలో వెల్ఫేర్ ఫండ్ కార్మిక శాఖకు చెల్లించడం లేదని దీంతో గుమస్తాలకు వచ్చే బెనిఫిట్స్ రావడం లేదని అన్నారు.నూతన దుకాణాల రిజిస్ట్రేషన్ లకు, రెన్యువల్స్ కు,వెల్ఫేర్ ఫండ్ వసూలుకు జిల్లా కలక్టర్ సాబ్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ ఆదాయానికి లాభం చేకూర్చుతూ,గుమస్తాలకు న్యాయం జరిగేలా చూడాలని చంద్రశేఖర్ దుకాణాలలో,ఫ్యాక్టరీలలో గతంలో మాదిరిగా తనిఖీలు నిర్వహించే అధికారాలు సహాయ కార్మికాదికారులకు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు గాయం తిరుపతిరావు మాట్లాడుతూ గుమస్తా లందరు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం అండగా వుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోగుమస్తాలుమోదుగుముడి నరసింహారావు,కాటినేని రామారావు,జీడిమళ్ళ హుస్సేన్,చల్లా నరసింహారావు,చిరగా కృష్ణ,ఆచంటి కృష్ణప్రసాద్,చెన్నకేశవులు,కొప్పుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత రైతుకు ఆర్థిక సహాయం

**- కాంగ్రెస్ యువ నాయకుడు సూదిని శరత్ రెడ్డి**

మాడ్గుల జూన్ 09 (నిజం చెపుతాం): మండల కేంద్రంలోని పెద్ద మాడ్గులకు చెందిన రైతు జల్లెల రాజు కాడెద్దు శుక్రవారం విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినాది. ఈ విషయం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు సూదిని శరత్ రెడ్డి తెలుసుకొని బాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించి 3000/ రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధిత రైతుకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్,రమేష్, బత్తుల శ్రీను, నూనె వెంకటయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ రాష్ట్ర అధ్యక్షురాలు క్రాంతి.**



మహేశ్వరం, జూన్ 9 నిజం, న్యూస్ ప్రతినిధి: ఉచిత శిక్షణ శిబిరాలను డ్వాక్రా మహిళ సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ ఎకనామికల్ డెవలప్మెంట్ రాష్ట్ర అధ్యక్షురాలు క్రాంతి తెలిపారు. ఆదివారం నాగారం గ్రామంలో డ్వాక్రా గ్రూప్ స్వయం సహాయక సంఘాల మహిళలకు నాబార్డు సహకారంతో సొసైటీ ఎకనామికల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ శిబిరాల ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనెల 12న నాగారం గ్రామంలో ఈ శిక్షణ శిబిరాలను ప్రారంభించడం జరుగుతుందని ఆమె అన్నారు. మహిళలు పదవ తరగతి పాస్ అయి ఉండాలని అన్నారు. టైలరింగ్ కటింగ్ కుట్టడం వచ్చి ఉండాలని ఆమె సూచించారు. మహిళలు స్వయం శక్తితో ఎదగడానికి ఈ ఉచిత శిక్షణ శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. ఈ శిక్షణ అనంతరం స్టై ఫండ్ ఇచ్చి సర్టిఫికెట్లను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ రమేష్, రంగారెడ్డి జిల్లా కో-ఆర్డినేటర్ షేక్ హాజీ బాబా, ట్రైనింగ్ మాస్టర్ సబిత, మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్ వివిధ గ్రామాల స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల హామీలు అమలు పర్చాలి



చెన్నరావుపేట రిపోర్టర్ జూన్ 9(నిజం న్యూస్ ) రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ గారి పిలుపుమేరకు.. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చెన్నారావుపేట మండల అధ్యక్షులు ఉప్పునూతల లింగమూర్తి గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో...ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి గారు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు పరచాలని కోరారు..ఎన్నికల కోడ్ ముగిసినందున ఉద్యమకారుల హామీలపై దృష్టి సారించాలని, మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా 250 గజాల ఇంటి స్థలం తో పాటు, నెలకు 30 వేల గౌరవ వేతనం లేదా పెన్షన్ ద్వారా ఉద్యమకారులకు సముచిత గౌరవం ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది..ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి. జిల్లా కార్యదర్శి కౌడగాని రాజీరు . గౌరవ అధ్యక్షులు వీర సింగ్ మండల కార్యదర్శి మెడికల్ లక్ష్మణ్ రెడ్డి .కోశాధికారి సింగారపు సునీల్ కుమార్.. బానోత్ గణేష్. నూకల ముత్తయ్య. శీలం రాజు. మైదం పోశాలు తదితరులు పాల్గొన్నారు

## వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలి

**- ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు జలగం శేఖర్ డిమాండ్**



తొర్రూర్ జూన్ 09(నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటు పాఠశాలల్లో వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు25 శాతం రిజర్వేషన్ కల్పించి ఫ్రీ ఎడ్యుకేషన్ అందించాలని ఎలక్ట్రానిక్ మీడియా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జలగం శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జర్నలిస్టు సమక్షంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ తెలంగాణలో వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలను ఇప్పటివరకు ప్రభుత్వాలు ఎన్ని మారినా కలం కార్మికుల జీవితాలు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న ఫోర్త్ ఎస్టేట్ గా చెప్పుకుంటున్న వర్కింగ్ జర్నలిస్టుల, కుటుంబాలకు ప్రభుత్వాలు ఇప్పటివరకు చేయూతనందించకపోవడం బాధాకరమన్నారు. వర్కింగ్ జర్నలిస్టులుగా వివిధ పత్రికల్లో వివిధ ఛానల్లో పనిచేస్తున్న విలేకరుల పిల్లలకు నూతన ప్రభుత్వం అయినా జర్నలిస్టుల కుటుంబాల స్థితిగతులను గుర్తించి ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని, అదేవిధంగా నిరంతరం వర్కింగ్ జర్నలిస్టులుగా పని చేస్తున్న వారిని గుర్తించి అక్రిడేషన్ కార్డులను ప్రభుత్వం సకాలంలో, అందించాలని వారు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల యొక్క సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని అదేవిధంగా వారి పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా చదువుకునే విధంగా, అవకాశం కల్పించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డీఈవోలకు విద్యాశాఖ నుండి తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టులు వార్త ప్రభ తెలుగు దినపత్రిక మహబూబాబాద్ జిల్లా స్టాపర్ పంతం సురేందర్, వెల్తూరి పూర్ణ రామచందర్, రాయిశెట్టి ఉపేందర్ ఎండి అమీర్, పెందోట కిషన్, వేల్పుల మహేష్, నాల్లం శ్రీనివాస్, బందు మహేందర్, కొండ్లె ఉమేష్, అశోక్, పల్లె దేవేందర్, సుమన్, అంకం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హేమచల లక్ష్మినరసింహా స్వామినీ దర్శించుకున్న బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



మంగపేట, జూన్,09(నిజం న్యూస్) బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మంగపేట మండలం మల్లూర్ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆదివారం నాడు కుటుంబ సమేతంగా మల్లూర్ శ్రీ హేమచల లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. పండితుల వద్ద వేదాశీర్వాదాలు తీసుకున్నారు. వీరు వెంట కాకులమర్రి ప్రదీప్ రావు, మల్లూరు దేవస్థానం చైర్మన్ నూతిలకంటి ముకుందం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూజల శ్రీనివాస్,రఘు మండల సోషల్ మీడియా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

## గ్రూప్ 1 ప్రిలిమ్స్ ప్రశాంతంగా జరిగింది

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 09 (నిజం చెపుతాం) జిల్లాలో ఆదివారం నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష టీజీపీఎస్సీ నిబంధన ననుసరించి పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.జిల్లాలో 12 సెంటర్లలలో నిర్వహించిన గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ఎగ్జామ్ ప్రశాంతంగా జరిగిందని, బయో మెట్రిక్ అటెండెన్స్ కూడా ఎలాంటి సాంకేతిక సమస్యలు లేకుండా హాజరైన ప్రతి అభ్యర్థి అటెండెన్స్ బయిమెట్రిక్ ద్వారా తీసుకోవడం జరిగిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.గ్రూప్1 ప్రిలిమ్స్ నిర్వహణలో మొత్తం అభ్యర్థులు 4412 గాను 3377 మంది అభ్యర్థులు హాజరయ్యారని కలెక్టర్ పేర్కొన్నారు.టీజీపీఎస్ నిబంధన మేరకు గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రవేట్ ఫీజుల దోపిడిని అరికట్టాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోతు సూర్య ప్రకాష్.**

**- అనుమతులు లేకుండా అడ్మిషన్ చేస్తున్న మరియు గుర్తింపు లేని పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి.**




తొర్రూరు జూన్ 09(నిజం న్యూస్)నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ ప్రవేట్ కార్పొరేట్ పాఠశాల కళాశాలలో ఫీజులో దోపిడీని అరికట్టాలని అదేవిధంగా ఫీజులో నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఎండీ అమీర్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గూగులోతు సూర్య ప్రకాష్ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ తొర్రూరు అనుమతులు లేకుండా కొన్ని బడా ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ అడ్మిషన్లు చేయడమే కాకుండా రిజిస్ట్రేషన్ ఫీజులు సైతం భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.అదేవిధంగా ఫీజులు హద్దు లేకుండా మితిమీరి పెంచుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.. విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి జలగలాగా పట్టిపీడిస్తున్నారని ,పేద విద్యార్థుల రక్తం తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చెందారు. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల విద్యార్థులకు 25% ఉచితంగా విద్యను అందించాలని అన్నారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల దోపిడి అరికట్టాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు జ్యోతి బాస్ ,గుండ్ల రాకేష్,ద్రావిడ్,చరణ్ ,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

**- పీడీఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్.**



కురవి,నిజంచెపుతాం,జూన్,09:నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరపాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కురవి మండలంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఎన్టీఏ నిర్వహించిన నీట్ రాతపరీక్ష,ఫలితాలపై అనేక అనుమానాలున్నాయని తెలిపారు.ఈ ఫలితాల్లో అవకతవకలు జరిగాయంటూ విద్యార్థులు, తల్లిదండ్రుల్లో అనుమానాలను వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.720కి 720 మార్కులు రావడమే ఇందుకు నిదర్శనమని వివరించారు. నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేసి, ఫలితాల అవకతవకలపై లోతుగా విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీట్ రాతపరీక్షను మళ్లీ నిర్వహించాలని కోరారు. ఆ ఫలితాలపై అనేక అనుమానాలు,సందేహాలు కలుగుతున్నాయని తెలిపారు. ఈ ఫలితాల్లో 62 మందికి 720కి 720 మార్కులు రావడం,ఒకే కేంద్రంలో ఎనిమిది మందికి పూర్తి మార్కులు రావడం,గ్రేస్ మార్కులు కేటాయించిన తీరు పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.గుజరాత్ కేంద్రంగా ఒక కన్సల్టెన్సీ సంస్థ ఒక్కో విద్యార్థి నుంచి పది లక్షల రూపాయలు తీసుకుని నీట్ ప్రశ్నాపత్రాన్ని లీక్ చేసినట్టు వార్తలొచ్చాయని తెలిపారు.విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోని మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నాయకులు మనోజ్ కుమార్ జైపాల్,ప్రకాష్,మహేందర్,వంశీ,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.


## గ్రూప్ 1 పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్





రామగుండం జూన్ 9 (నిజం చెపుతాం )తెలుగు దినపత్రిక ప్రతినిధిరామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలో గోదావరిఖని లోని చైతన్య డిగ్రీ కళాశాల, పెద్దపల్లి పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ కేంద్రం లోని ఆర్ బి హెచ్ వి స్కూల్, ప్రభుత్వ బాలుర స్కూల్ లలో ఏర్పాటు చేసిన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్ తరలింపు గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున 500 మీటర్ల లోపు ఎవరు కూడా గుమి కూడా వద్దని సూచించారు. సిపి, వెంట పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్, మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపీఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు గోదావరిఖని ఏసిపి రమేష్ పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ,మంచిరాల ఏసిపి ఆర్ ప్రకాష్, ఏ ఆర్ ఏసీపీ సురేంద్ర, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, పెద్దపెల్లి సిఐ కృష్ణ మంచిర్యాల ఇన్స్పెక్టర్ బన్సీలాల్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, ఎస్ఐ లు ఉన్నారు.

## ముగిసిన శనీశ్వర స్వామి వార్షికోత్సవ వేడుకలు





వినుకొండ రూరల్ జూన్ 9(నిజం చెపుతాం) దేశంలోనే రెండవదిగా మన రెండు తెలుగు రాష్ట్రాలలో నే మొట్టమొదటిసారిగా సతి సమేతంగా నిర్మాణం జరిగి వైభవంగా పూజలు జరుపుకుంటున్న మహిమాన్విత శ్రీ జేష్ఠ లక్ష్మీ సమేత శ్రీ శనీశ్వర స్వామి దేవస్థానం నందు ఆదివారం మూడో రోజు వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవపేతంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు అర్చకులు జానపాటి పరమేశ్వరరావు మాట్లాడుతూ ఆదివారం చివరి రోజు ఉదయాన్నే గణపతి పూజ, ఉత్సవమూర్తులకు విశేష అభిషేకములు శ్రీ శనిదేవుని మూలవిరాట్ కు విశేష అభిషేకాలు ఒక వెయ్యి ఎనిమిది నామాలతో సహస్రనామార్చన పూజ శ్రీ జేష్ట లక్ష్మి శ్రీ శనీశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం గణపతి హోమం సుదర్శన హోమం నవగ్రహ హోమం శని దేవునికి 190 సార్లు హోమ పూర్ణాహుతి నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినదని తెలిపారు ఈ కార్యక్రమంలో కూరాకుల రాము రేవెళ్ల శ్రీనివాసరావు పేరూరు సాయికుమార్ అట్లూరి ప్రసాద్ అట్లూరి మల్లికార్జున చలమల రఘురాం పేరూరి కాశీనాథ్ పగడాల అశోక రెడ్డి గాజుల వరప్రసాద్ పొట్లూరి శ్రీకాంత్ వెన్న వెంకట లక్ష్మయ్య భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమెజాన్ వారి ఆర్థిక సహాయంతో బాల వికాస ఆధ్వర్యంలో రుతుస్రావం పై అవగాహన




డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ జూన్ 09 నిజం న్యూస్ మహిళలు నెలసరి సమయంలో మెనుస్ట్రువల్ కప్ లను ఉపయోగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని బాల వికాస ప్రతినిధి దావారి వసంత అన్నారు. ఆదివారం అమెజాన్ వారి ఆర్థిక సాయంతో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని బాలవికాస సంస్థ కార్యాలయంలో వ్యక్తిగత పరిశుభ్రత, మెనుస్ట్రువల్ కప్స్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతు మహిళలు నెలసరి సమయంలో పాడ్స్ ను ఉపయోగించడం వల్ల చాలా అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. కాన్సర్ తో పాటు వాతావరణం కాల్యుష్యం ఏర్పడుతుందన్నారు. వాతావరణం సైతం మనం కాపాడుకోవాలని సూచించారు. మహిళలకు . మెన్స్ వల్ కప్ లను ఉపయోగించడం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని,అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. 120 మందికి మెన్స్ వెల్ కప్ లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర,జుజ్జూరి ఉపేంద్ర, డోనికెన ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన టిటియు జిల్లా శాఖ





రాజన్న సిరిసిల్ల, జూన్ 9 (నిజం చెపుతా%శీ%) రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న బాషా పండితుల, వ్యాయామ ఉపాధ్యాయుల టీచర్ పోస్టుల్ని అప్గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలంగాణ టీచర్స్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండికొప్పుల రవి, తడుకల సురేష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల విద్యా శాఖ కమిషనర్ ద్వారా శనివారం జారీ అయిన ఈ ఉత్తర్వులతో రాష్ట్రంలో 10,479 మంది ఉపాధ్యాయులకు ప్రయోజనం కలుగుతున్నదని తెలిపారు. తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీ, సంస్కృతం, కన్నడం భాషలను బోధిస్తున్న బాషా పండితులను ఇక నుంచి ప్రభుత్వం స్కూల్ అసిస్టెంట్ (లాంగ్వేజెస్)లుగా గుర్తిస్తుందని ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లను (పీఈటీ)లను స్కూల్ అసిస్టెంట్ (పి డి )లుగా గుర్తించనున్నదని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సోమవారం రోజున ధ్రువ పత్రాల పరిశీలన జరుగుతుందని అన్నారు. బాషా పండితుల, వ్యాయమ ఉపాధ్యాయుల అప్గ్రేడేషన్ వివాదం 20 సంవత్సరాల నుండి కొనసాగుతున్నందున ధ్రువపత్రాల పరిశీలన సవ్యంగా జరిపించాలని జిల్లా విద్యాధికారిని పత్రిక ముఖంగా కోరుతున్నట్లు తెలిపారు. బాషా పండితుల, వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలను ఒక కొలిక్కి తీసుకొచ్చిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రామోజీరావు మృతి పత్రిక రంగానికి తీరని లోటు

**- చేవెళ్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బేగరి గోపాల్**



చేవెళ్ల, జూన్09 (నిజం న్యూస్) : ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మరణం పత్రిక రంగానికి తీరని లోటు అని చేవెళ్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బేగరి గోపాల్ కొనియాడారు. ఆయన అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన రామోజీరావు సంతాప సభలో జర్నలిస్టులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్ చారి, సుభాష్ రెడ్డి, రాకేష్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు మాట్లాడారు. ఈనాడు పత్రిక అధినేత రామోజీరావు అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తుందన్నారు. జర్నలిజానికి విశ్వసనీయత విలువలు జోడించి తెలుగు జర్నలిజం రంగానికి వన్నె తెచ్చిన వ్యక్తి రామోజీరావు అని కొనియాడారు. గత 50 సంవత్సరాలుగా పత్రిక రంగం ద్వారా ప్రజలకు రామోజీ రావు ఎంతో సేవ చేశారని, పాత్రికేయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని కొనియాడారు. పత్రిక రంగం ద్వారా రామోజీరావు చేసిన సేవలు స్థిర స్థాయిగా నిలిచిపోతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండాల రాములు, నాయకులు వెంకటేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను, కళలను ఇనుమడింప చేయాలి

